స్థాపితం 1926

The Largest Circulated Telugu Daily from the Capital

రిజిష్టర్డు నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

100256

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
8 నెలలకు	,,	7-00
విడిగా పి	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సంపుటి 17 సంచిక 150 • హైద్రాబాదు 6—6—1964 శనివారం • 4 పేజీలు 7 నయాపైసలు

నాగార్జునసాగర్‌కు కేంద్ర ఋణం

న్యూఢిల్లీ, జూన్ 5

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై వర్తమాన ఆర్థిక సంవత్సరములో ఖర్చుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం రూ.250 లక్షల అప్పు మంజూరు చేసింది.

గతమూడు సంవత్సరాలలోనూ అంటే 1961 నుంచి 1964వరకూ కేంద్రం ఈ ప్రాజెక్టు నిర్వహణకు మొత్తం రూ. 80 కోట్ల 50 లక్షలు అప్పుగా ఇచ్చింది. తాజాగా మంజూరైన పై అప్పుతో సహా, యీ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్రం ఇచ్చిన మొత్తం అప్పు రూ. 70కోట్ల 71 లక్షలు.

విషాన్నం తినడంవల్ల పంచాయత్ అధ్యక్షుని మృతి

అనంతపురం జిల్లాలో ఒక సంఘటన

అనంతపురం, జూన్ 5

అయ్యవారిపల్లి గ్రామపంచాయత్ అధ్యక్షుడుగా ఎన్నికైన నారాయణ రెడ్డి అతని బంధువు రామకృష్ణారెడ్డి ఈనెల 3వ తేదీని విషాన్నాన్ని భుజించడంవల్ల మరణించారు.

క్రొత్తగా ఎన్నికయిన గ్రామపంచాయత్ అధ్యక్షుని గౌరవార్థం జూన్ రెండవ తేదీన విందు ఏర్పరచబడినదట. ఆవిందులో నారాయణరెడ్డి మరో అర్గురు పాయసాన్ని భుజించినవెంటనే వాంతి చేసుకోవడం ప్రారంభించారట పంచాయత్ అధ్యక్షుని, అతనిబంధువును మరునాడు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి చేర్పేలోగానే చనిపోయారు ఆస్పత్రిలో చేర్పబడిన మిగతా ఐదుగురి పరిస్థితి ప్రమాదభరితంగాలేదు.

పోలీస్ దర్యాప్తు సాగుతున్నది.

బ్యాంకుల జాతీయకరణ తొలిచర్య కారాదు

న్యూఢిల్లీ, జూన్ 5

బ్యాంకుల జాతీయకరణ తుది చర్యగా తీసుకొనవలసినదే కాని త్వరపడరాదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ బ్యాంకుల జాతీయీకరణ తొలి చర్యకాకూడదన్నారు.

శ్రీ. విజి. రాజు ఆరోగ్యస్థితి

చండిగర్, జూన్ 5

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు ఇంకా స్పృహ రాలేదు. వీరిఆరోగ్య పరిస్థితిలో కొంత అభివృద్ధి కాన్పిస్తున్నది.

భూసంస్కరణల అమలులో మరో ముందంజ

రాజ్యాంగపు 17వ సవరణబిల్లు ఆమోదం

కార్పొరేషన్ ఎన్నికల రంగం:

పోటీ లేకుండా 7 సీట్లు కాంగ్రెసు వశం

హైదరాబాద్, జూన్ 5

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు పోటీ లేకుండా మరో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్.ఎం. రామస్వామి ఎన్నికైనట్లు ప్రకటింపబడగలదు. కాగా ఇప్పటికి పోటీలేకుండా 7 స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నట్లు.

శ్రీ రామస్వామి రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్త, ఈయన అమీర్ పేట నియోజకవర్గం నుండి కార్పొరేషన్‌కు కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచారు. ఈయనకు ఒక ప్రత్యర్థిగా నిలిచిన స్వతంత్రుడు అబ్దుల్ గఫూర్ ఖాన్ తాను ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారికి తెలియజేశాడు.

కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగకుండానే పోటీ లేకుండా 7 గురు అభ్యర్థులిప్పటికి గెలుస్తున్న పరిస్థితిపై నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ వ్యాఖ్యానిస్తూ మూతన మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాభ్యుదయ కారకమైనకృషిని చేపట్టి నిర్వహించగలపార్టీ ఒక్క కాంగ్రెసే నన్నారు. ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న కాంగ్రెసు మిన్న వాదులు తాము కాంగ్రెసువారికి వ్యతిరేకంగా అభ్యర్థులుగా నిలువలేమని దరఖాస్తులతోపాటు లిఖిత పూర్వకంగా వ్రాసియిచ్చారు తమ మాటను వాగ్దానాన్ని తామే ఉల్లంఘించే వ్యక్తులపట్ల ప్రజలు నమ్మకము ఉంచబోరనీ ఆటువంటివారిని ప్రోత్సహించబోరనీ ఆశిస్తున్నానని శ్రీ ఎం. సత్యనారాయణ అన్నారు.

శ్రీ నెహ్రూకు పశ్చిమ జర్మనీ పార్లమెంటు శ్రద్ధాంజలి

బాన్, జూన్ 5

పశ్చిమజర్మనీ పార్లమెంటు సభ్యులు నేడు కీ-శే-నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించారు.

పశ్చిమజర్మనీ పార్లమెంటు దిగువ సభఅధ్యక్షులు డా॥ గెర్‌స్టెన్ మేరు గొప్పదైన భారత రాజ్యాన్ని నిర్మించిన మహావ్యక్తి నెహ్రూ అని ఆతని పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోగలదని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

మైసూరులో న్యూస్ ప్రింటు కర్మాగారం

ప్రయివేటురంగంలో ఏర్పాటుకు ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 5

మైసూరురాష్ట్రంలో ప్రయివేటు రంగమందు న్యూస్‌ప్రింటు కర్మాగారము ఏర్పాటుచేసే ప్రతిపాదనను నిర్ధారితాన్యా కేంద్రం ఆమోదించినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోకసభలో తెలిపారు:

ఈకర్మాగారంలో 80 వేలటన్నుల న్యూస్‌ప్రింటు ఉత్పత్తి జరగలదట. కెనడా సంస్థతోకలిసి ఇది ఏర్పాటవుతుంది.

భారతజాతి అభ్యున్నతికి శ్రీ నెహ్రూ దోహదం

న్యూఢిల్లీ, జూన్ 5

శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జీవితాంతం వరకూ ఒక అసామాన్య వ్యక్తిగా పరిగణన పొందారు. ఆయన అమరులు. అమరులలో కూడా ఆయన కొక ప్రత్యేకత సిద్ధించింది. ప్రపంచంలో మరే వ్యక్తి కూడా తాను జీవించిఉన్న కాలంలోనే స్వదేశంలోనూ విదేశాలలోనూ లక్షలాది ప్రజల హృదయపూర్వక ఆదరాభిమానాలను నెహ్రూవలె చూరగొన్నది లేదు. సామాన్య మానవులంతే ఆశించే అశా సామరస్యాలు, విజ్ఞాన ధనం, నైతికదీప్తి, నిస్వార్థత, సర్వసంపూర్ణమైన కార్యదీక్షా నిమగ్నత- ఇవన్నీ రాశీభూతమై శ్రీ నెహ్రూలో కన్పించాయి. అమరజాంతం కూడా ఆయనలో యౌవనోత్సాహం పరవళ్ళు త్రొక్కుతూనే ఉన్నది. సర్వతతై ఆయన అన్వేషణ సాగిస్తూనేవచ్చారు. దయార్ద్ర హృదయంతో ఆయన సకల మానవ కోటి స్నేహాన్ని కాంక్షించారు. ప్రపంచంలో వివిధ రూపాలలో కన్పించే సౌందర్యం అంతా ఆయనలో రూపుకట్టుకొన్నది. ఆయన విశ్రాంతి అన్నది రుగడు. ఆయన చేసిన నిర్విరామకృషిమూలముగా ఆయనచేపట్టిన ప్రతి అంశానికీ ఒకఉదాత్తత అబ్బింది. ఆయన ప్రపంచంలో మహనీయులలో మణిపూస.

శ్రీ నెహ్రూ భారతదేశానికేకాక మొత్తం ప్రపంచానికే గణనీయమైన సేవచేశారు. ఆయన ప్రపంచ దేశాలకు ఇచ్చిన సందేశం మున్ముందు ఎల్లవేళలా చిన్నిస్తూనే ఉంటుంది. అయితే ఆయన వారసులుగా భారతీయులు పాతత ప్రతిష్ఠ నిలబెట్టుకోవలసి ఉన్నది. ఆయన ఏనాడూ నిద్రాహారాలు ప్రచారం చేసిన వ్యక్తి కాదు. ఆయనేమీ రాజ్యాలు స్థాపించలేదు. ఆయనదేమీ శిష్యవర్గం కూడా ఇతియ ముతాలేదు. ఆయన ఇటు ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ విస్తృతాధికారాలు చెలాయించలేదు. ఆయన పనిర్ణయం చేసినా అది సభ్యులందరి ఏకగ్రీవాభిప్రాయంగానే కన్పిస్తూ వచ్చింది. ఆయన సామాన్యంగా మనసులోఉన్న అభిప్రాయాలను ప్రకటించి ఆతర్వాత వాటి బాగోగుల పరిశీలన సాగించేవారు. కొన్ని సందర్భాలలో ఆయన పైకి ఇతరుల అభిప్రాయాలపట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు కూడా కన్పించేవారు. ఆశ్చర్యం ఎరిగినవారికి ఆయన పద్ధతి అవగతం అవుతుంది. భారతదేశ విభజన జరిగినప్పుడు దేశంలోన్నిక్లిష్ట సమస్యలను, తీవ్ర ఆపత్తులను ఎదుర్కొవలసివచ్చింది. అటువంటి విపత్కర సమయంలో మనిషిలో ఉదేశాలు పెరిగాయి. ప్రాపంచిక విలువలకే ప్రాధాన్యం పోయింది. మానవత్వం పోయింది. అటువంటి సందర్భాలలో శ్రీ నెహ్రూ దుర్మీతులుగా మారిపోయేవారు. దుష్టశక్తుల్ని అడ్డుకొనడానికి మహావీరుడిలా రూపొందేవారు

యావద్భారతదేశం పైనా శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రభావం ప్రసరించింది. ఆయన జీవించిఉన్న కాలంలో దేశంలో ప్రతివిషయంపైనా ఆయన ప్రభావం స్పష్టంగా కన్పించింది. అయితే ఆ మహనీయుడు ప్రారంభించిన కృషి ఇంకా అసంపూర్ణంగానే ఉండిపోయింది. రెండుతరాల భారతీయుల జీవితాలకూ, అభిప్రాయాలకూ సరియైన రూపుదిద్దారు. అయితే సంపూర్ణభావసమైక్యత ఇంకా సాధించవలసి ఉన్నది. దేశంలో జాతీయతా భావం వెల్కుతన్ని మహావృక్షంగా రూపొందడానికి ఆయన అనుపమానమైన సేవచేశారు. ఆయన నాటిన ఈమొక్క పెరిగి పెద్దది కావలసి ఉన్నది. దేశంలో ఒక ప్రత్యేకమైన ప్రజాస్వామిక వ్యవస్థ నెలకొల్పబడింది. అయితే ప్రజాస్వామ్యం ఒక జీవనవిధానముగా, మానవ, సాంఘిక సంబంధ బాంధవ్యాలను పెంపొందించే ఒకనిర్దిష్ట పద్ధతిగా అభివృద్ధి చెందవలసి ఉన్నది. సోషలిస్టు పంథాలో భారతదేశం పురోగమించడానికి ఆయన నిర్విరామమైన కృషిచేశారు. అయితే ఈమార్గంలో ఇంకా సాధించవలసినది చాలాఉన్నది. మూడు మూడు పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆర్థిక, సాంఘిక పరిణామాలను తీసుకొని రావడం జరిగింది. ప్రత్యేకమైన ప్రాజెక్టులను నిర్మించడం జరిగింది. అయితే దేశంలో దారిద్ర్యం నిర్మూలనంకాలేదు. సాంఘికన్యాయం పూర్తిగా పాదు కొల్పడం జరగలేదు. ఆదాయంలో అయితేనేమి సంపదలో అయితేనేమి తీవ్రమైన అసమానతలు ఇంకా ఉండనే ఉన్నాయి. ఆయా రంగాలన్నింటిలో కూడా అభివృద్ధి సాధించడానికి కృషి ప్రారంభమైంది కాని ఆయాలక్ష్యాలను ఇంకాసాధించవలసే ఉన్నది

శ్రీ జవహర్ లాల్ నెహ్రూ తన వారసులకు ఇచ్చివెళ్ళిన సంపద ఇదే.

భారత ప్రజలు వారివారి ప్రాభవ ప్రావీణ్యాలనుబట్టి వారి ఇష్టానుసారం బృహత్తరమైన నిర్మాణాలను నిర్మించుకొనవచ్చును. ఇదంతా ప్రజల స్వవిషయం వారు భవిష్యత్తులో ఏమి చెయ్యనున్నారో మన కంతా తెలియదు. దేశంలో సమస్త రంగాలలోనూ శ్రీ నెహ్రూ పునాదులు వేశారు.

గాంధీమహాత్ముడు భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించాడు. శ్రీ నెహ్రూ భారతీయులకు ఒకనూతన దృక్పథాన్ని కల్పించారు. లక్ష్యాలు నిర్దేశించి క్రొత్తమార్గం చూపించారు.

(యోజనప్రతిభాసంపాదకీయంనుంచి)

నేటితో పార్లమెంటు సమావేశం సమాప్తి

న్యూఢిల్లీ, జూన్ 5

రాజ్యాంగపు 17 వ సవరణ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించడంతో దేశంలో భూసంస్కరణల అమలును శీఘ్రతరం చేయడానికి పార్లమెంటు మార్గాన్ని సుగమం చేసినట్లయింది.

రాజ్యసభ ఈబిల్లును 171 ఓట్లు అనుకూలముగా 9 ఓట్లు వ్యతిరేకముగా ఆమోదించింది. ఇక ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికై సంపబడుతుంది.

లోకసభ సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ ప్రస్తుత సమావేశము రేపటితో పూర్తి అవుతుంది. శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నాయకత్వంలో క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంటు తిరిగి ఎప్పుడు సమావేశమయ్యేదీ నిర్ణయమౌతుంది. బహుశః ఆగస్టు మధ్యనుండి లేక సెప్టెంబర్ నుండి పార్లమెంటు వరాకాల సమావేశం ప్రారంభం కావచ్చు.

ఈవారం తొలి భాగంలో ఈ బిల్లు లోకసభలో చర్చకు వచ్చినప్పుడు స్వతంత్రపార్టీ గ్రూపు తీవ్రంగా వ్యతిరేకించింది. మిగతా అన్ని ప్రతిపక్షాలవారు పెక్కు ఇండిపెండెంట్ సభ్యులతో ఈ బిల్లును బలపరచారు.

భారత రాజ్యాంగపు 81 వ ప్రకరణను సవరించే ఈబిల్లు ప్రకారం యెవరైనా స్వంత సేద్యం కింద ఉంచుకున్న భూమిని చట్టప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి వీలు లేదు. స్వంత సేద్యం కింద గల ఇట్టి భూమి గరిష్ఠ పరిమితికి లోబడి ఉన్నంతవరకూ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం స్వాధీనపరచుకోవచ్చును. ఇంకా ఈబిల్లు రాష్ట్రాలు చేసినట్టి 84 భూసంస్కరణల శాసనాలకు రక్షణను కల్పిస్తున్నది

స్వంత సేద్యం కింద గరిష్ఠ భూపరిమితి లోబడి ఉన్న భూమిని మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం యివ్వకుండా స్వాధీనపరచుకొనడానికి యే రాష్ట్రం చేసిన శాసనమైనా అవసరం కల్పిస్తూ ఉంటే అట్టి శాసనం లోపభూయిష్ఠమైనదని అరిచెల్ల నీరదనిన్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ భూపేన్ గుప్త (కాం) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ విపులీకరించారు.

స్వంత సేద్యం పరిధిని పరిమితం చేయాలని కమ్యూనిస్టు ఎం. పి. కె. దామోదరన్ ఈబిల్లుకు ప్రతిపాదించదలచిన సవరణను న్యాయమంత్రి శ్రీ సేన్ త్రోసివేశారు. స్వంతసేద్యమంటే ప్లానింగ్ కమిషన్ అన్ని రాష్ట్రాలకు ఇచ్చిన నిర్వచనం ఒక కుటుంబసభ్యులు చేసుకొనే సేద్యమే కాదు, కూలి నౌకర్లను పెట్టి లేక కూలీ ఇచ్చి తమపర్యవేక్షణలో చేసుకునేవ్యవసాయంగూడా స్వంత సేద్యంలోకి రాగలదు.

ఈబిల్లు మూడవ పరిశీలనకు ముందు రాజ్యసభలోని స్వతంత్ర గ్రూపునాయకుడు దయాభాయి పటేల్ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులు అమలుపరచదలచిన శాసనాలు చేస్తున్నదన్నారు. ఇది ఆస్తికి సంబంధించిన ప్రాథమిక హక్కులకు భంగాన్ని కలిగిస్తున్నదని వాదించారు.

ఈబిల్లులోని ఒక క్లాజుపై జరిగిన ఓటింగ్‌లో స్వతంత్ర పార్టీ సభ్యులు పాల్గొనలేదు.

మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, జూన్ 5

కొన్ని రాష్ట్రాలలో మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రణాళికా వ్యయంలో కోరతపర్చడే అవకాశం ఉన్నదని నేడులోకసభలో ఇరిగేషన్ మంత్రి డా॥ కె. ఎల్. రావు తెలిపారు.

చైనా నాయకులకు డల్లెస్, డిగాల్ గురుత్వం

ప్రెస్‌రివ్యూ పత్రిక ప్రచురించిన సూక్తుల ఆంధాళీలో వెల్లడి

మాస్కో, జూన్ 5

సర్వదానసిద్ధశాతత్వాన్ని తాము అమెరికా విదేశాంగమంత్రిగా 1958-59) పనిచేసిన జాన్‌ఫాస్టరు డల్లెస్ మండి నేర్చుకున్నట్లు చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాధినేత మావ్ సేటుంగ్ అన్నాడు.

"ఆంధాలజీ" పేరుతో ప్రెస్‌రివ్యూ ప్రకటించిన చైనా నాయకులసూక్తి సంపుటిలో ఈ అంశము వెల్లడించబడింది.

1958 లో డల్లెస్‌నుగురించి ఒక వ్యాసం ప్రచురించబడింది. అందులో డల్లెస్ ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధముగా ఉన్నట్లు వ్యవహరించేవాడనీ అది అతని రాజనీతి ఎత్తుగడనీ పైగా శాంతిని పోషించడానికి అలాగటించేవాడనీ వ్రాయబడింది.

ఈ ఆంధాలజీలో ప్రకటించబడిన మావ్ సేటుంగ్ సూక్తులన్నీకూడా శాంతికి, సోషలిజానికిచెందిన సమస్యలుగా రేటాయించబడి 1959 లో దక్షిణ అమెరికా జర్నలిస్టుల గోష్ఠియందు వ్యక్తపరుపబడిన అభిప్రాయాలు.

మేము చాలా విషయాలు డల్లెస్ వద్ద నేర్చుకున్నాం, ఆయన మాకు బోధకుడు. ఆయన యుద్ధసన్నద్ధనీతి మాపట్ల ఉద్దేశించబడిన రాజనీతి. అదే రాజనీతిని మేమూ వేర్పుకొని త్వమోయ్‌దీవి వ్యవహారంపట్ల అనుసరిస్తున్నాంఅని మావ్ సే టుంగ్ అప్పట్లో అన్నాడట.

కాంబోడియా అధిపతి ప్రిన్స్‌నరోదము సిహనౌక్‌తో ముచ్చటిస్తూ చైనా ప్రధాని చౌఎన్‌లై "అన్నతమ్ము ప్రెసిడెంట్ డిగాల్ పాశ్చాత్య రాజనీతి పేత్తడేగాని ఆయనలో మాగుణాలు చాలాఉన్నాయి" అన్నాడట. ఈ సూక్తికూడా ఈ ఆంధాలజీలో ఉంది

శ్రీ నెహ్రూ పేర అవార్డు

న్యూఢిల్లీ, జూన్ 5

సాంస్కృతిక వ్యవహారాల భారతీయ సమితి పాలకవర్గం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు అంతర్జాతీయ సామరస్యానికై కృషిచేసే వారికి రు. లక్ష అవార్డును ఇచ్చుటకు కీ-శే-జవహర్‌లాల్ నెహ్రూ పేర ఒకనిధిని ఏర్పరచుటకు నిర్ణయించినది. ఈసమావేశానికి కేంద్ర విద్యామంత్రి చాగ్లా అధ్యక్షతవహించారు

రాజస్థాన్‌లో ఇరిగేషన్ సౌకర్యాల పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 5

రాజస్థాన్‌లో ఇరిగేషన్ సౌకర్యాలు పెరిగాయి. ఆరాష్ట్రంలో 1962-63లో 8.92లక్షల యకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలుండగా, 1963-64లో 11.46లక్షల యకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు యేర్పడినాయి. 1962-63లో 6.57లక్షల యకరాలకు ఈసౌకర్యాలను వినియోగించుకోటం జరగ్గా 1963-64లో 9.81 లక్షల యకరాలకు ఈసౌకర్యం వినియోగించుకోటం సంభవించింది 1962-63లో ఈసౌకర్యంలో నూటికి 26-వంతులు వినియోగించుకోటం జరగలేదు. 1963-64కు యిది నూటికి 18.7వంతులకు తగ్గింది. శ్రీ జాన్ సింగ్ లోకసభలో అడిగిన ప్రశ్నకు సమాధానముగావిద్యుత్శక్తి ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈసమాచారం తెలిపారు.

జూన్ 8 జాతీయ సమైక్యతాదినం

ఏడుగురు ఎం, పి, ల సూచన

న్యూఢిల్లీ, జూన్ 5

అలహాబాదులో త్రివేణి సంగమం వద్ద శ్రీ నెహ్రూ అస్థికల నిమజ్జనం చేసేరోజు జూన్ 8వ తేదిని జాతీయ సమైక్యతాదినముగా జరుపాలని పార్లమెంటు యొక్క ఏడుగురు సభ్యులు నిన్న సూచించారు. ఈ జాతీయ సంతాపదినాన్ని జాతీయ ఐక్యతాదినముగా మార్చాలని వీరు అభిప్రాయపడినారు, ఈ ఏడుగురు ఎం. పిలు ఎస్-ఎం-బెనర్జీ హోమిదాజి, గౌరీశంకర్ కాట్కారు, కాశీరామ్ గుప్త ప్రకాశ్ వీర్ శాస్త్రి, హెచ్-పి-చటర్జీ కె-కె-వారియరు-

అలీన విధాన ప్రాబల్యానికి నెహ్రూ సేవల ప్రస్తుతి

అలీనరాజ్య ద్వితీయ సమ్మేళనపు ఏర్పాట్ల స్థాయీ సంఘం జోహార్లు

కైరో, జూన్ 5

అలీనరాజ్యాల ద్వితీయ సమ్మేళనాన్ని ఏర్పాటుచేసే పన్నాళాల నిమిత్తం నిన్నఇక్కడ సమావేశమైన పదిమంది సభ్యులుగల స్థాయీ సంఘం పండిత జవహర్‌లాల్ నెహ్రూ అస్తమయంవల్ల అలీన విధానానికి సంభవించిన తీవ్ర నష్టంపట్ల సంతాపాన్ని వెల్లడించింది.

కైరోలోని ఇథోపియా రాయబారి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రధాని శ్రీ నెహ్రూ నిర్యాణానికి సంతాపం వ్యక్తపరుస్తు రెండునిమిషాలు మౌనం పాటించబడింది. ఈస్థాయీ సంఘ సంతాపాన్ని శ్రీమతి ఇందిరాగాంధికి నెహ్రూ కుటుంబ సభ్యులకు, భారత ప్రభుత్వానికి తెలుపవలసిందిగా భారత రాయబారి ఆజీం హుస్సేన్‌ను ఈసమావేశం కోరింది.

అలీన విధాన ప్రాబల్యానికి, ప్రపంచశాంతికి శ్రీ నెహ్రూ సేవల్ని గురించి సింహళ రాయబారి శామ్యుయల్ ఫెర్నాండో, అల్జీరియా రాయబారి అఖ్తర్ ఇబ్రాహీంలు ప్రసంగించారు

పిమ్మట ద్వితీయ అలీనరాజ్య సమ్మేళనం ఏర్పాట్లను గురించి సమావేశములో చర్చించబడింది.

ఈస్థాయీ సంఘంలో గల పదిరాజ్యాలు ఇవి: అల్జీరియా, సిలోన్, ఘనా, ఇథోపియా, గినియా, ఇండియా ఇండోనీషియా, ఇరాక్, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా,

ఈస్థాయీ సంఘం తిరిగి వచ్చే మంగళవారం నాడు సమావేశమౌతుంది.

పండిత శివశర్మ

సింహళ ప్రభుత్వ ఆయుర్వేద గౌరవ సలహాదారుగా నియామకం

బొంబాయి, జూన్ 5

రాష్ట్రపతికి గౌరవ ఆయుర్వేద భిషక్కుగా ఉంటున్న పండిత శివశర్మను సింహళ ప్రభుత్వం తమకు ఆయుర్వేద సలహాదారుగా గౌరవస్థాయిలో నియమించుకున్నట్లు ఇక్కడికి అందిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో పెట్రో కెమికల్ కర్మాగారం

టోకియో, జూన్ 5

రాజస్థాన్‌లో పెట్రో కెమికల్ ఫార్మాప్రాజెక్టును స్థాపించడానికి జపాన్ మరియుభారత సంస్థల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి.

మిట్సుయి అండ్ కంపెనీ అను జపాన్‌సంస్థ ఈకర్మాగార స్థాపనకై దాదాపు 80 మిలియన్ పౌండ్ స్టెర్లింగ్‌ల పరవళిని ఇవ్వగలదు.

స్వర్గీయ నెహ్రూకు రాష్ట్ర మంత్రిమండలి జోహార్లు

హైదరాబాద్, జూన్ 5

ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నేడిక్కడ సమావేశమై స్వర్గీయ ప్రధాని నెహ్రూ నిర్యాణంపట్ల సంతాపం వెల్లడిస్తూ తీర్మానం శాసించింది.

ఈసంతాప తీర్మానంలో స్వర్గీయ నెహ్రూకు హృదయ పూర్వకంగా జోహార్లర్పించబడ్డాయి.

ఆంధ్ర రాష్ట్రాన్ని 1953 అక్టోబరు 2న ప్రారంభించినది శ్రీ నెహ్రూ. 1956నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రారంభించినది కూడా నీయనే. 1955లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుమీద పనిని, 1963జూలైలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులపై పనిని శ్రీ నెహ్రూ ప్రారంభించారు. ఈసంఘటనలన్నీ తీర్మానంలో ప్రస్తావించబడ్డాయి. హైదరాబాద్ నగరంపట్ల దానిమీద మమకారంపట్ల శ్రీ నెహ్రూకు అభిమానం మెండు అని తీర్మానంలో మంత్రిమండలి పేర్కొన్నది.

స్వర్గీయ ప్రధానిపట్ల గౌరవవ్యక్తీకరణగా మంత్రిమండలి వేరే కార్యక్రమమేమీ చేపట్టకుండాసమావేశాన్ని వాయిదా వేసింది.

పంచాయత్ ఎన్నికల్లో పోలీస్ కాల్పులు

ఒకరి మృతి ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, జూన్ 5

పంచాయత్ ఎన్నికల సందర్భంగా వివిధ ముఠాలు ఘర్షణ పడటాన్ని నర్దుబాటుచేయడానికి నల్లూరుకర్నూలు జిల్లాలో నిన్న పోలీసులు కనీసము మూడు రౌండ్ల కాల్పులు జరుపాల్సి వచ్చింది.

నిన్న ఎమ్మిగనూర్ పంచాయత్ సమితిలోని కంకిపాడు గ్రామములో పోలీసు కాల్పులు జరుపడంవల్ల ఒకరు చనిపోయినారు ముగ్గురు గాయపడినారు. ఘర్షణపడిన వర్గాలు రెండు విరోధ కాల్లవల్ల ఒకపోలీస్ ఇన్స్పెక్టర్ ఐదుగురు ప్రత్యేక సాయుధపోలీసు కానిస్టేబుల్‌లకు గాయాలు అయినవి.

రుద్రవరం పంచాయత్ సమితిలోని మహాదేవపురం గ్రామంలో పోలీసు కాల్పులు జరుపవలసి వచ్చింది. ఈ కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు

14 వ సంయుక్త వారం
కిరణ్ ప్రొడక్షన్స్:
నవగ్రహ పూజా మహిమ
శ్రీ కాంతారావు వాసంతి, రాజనాల, జీ. వరలక్ష్మి.
అమర్
విల్కిలగూడ
ఆటలు: 2-30, 6-00, 9-30
2 వ వారం!
వీరందాజ్ - కరీంనగర్
మరియు
హనుమాన్ టాకీస్ - రాయచూర్
వెంకటలక్ష్మి - ఖమ్మంమెట్టు
భాస్కర్ పిక్చర్ ప్యాలెస్
నల్లగొండ
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!
నేడే చూడండి
అశోక్
ప్యారడైజ్
దేశద్రోహులు
దర్శకత్వం: S. రాజేశ్వరరావు
ఆటలు: 2-30, 6-00, 9-30.
అశోక్ లో పండిట్ నెహ్రూ అంత్యక్రియల న్యూస్ రీల్ చూపించబడు చున్నది.
—డిలక్స్ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి
సర్కస్ చిత్రాన్స్:
రుస్తుమ్ రోమ్
RUSTOM-E-ROME
శ్రీ దారాసింగ్, విజయచౌదరి, ఆజూద్, సన్ ఆఫ్ కింగ్.
ప్యాలెస్ - హైదరాబాద్
సరోజ్ - సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
పీపుల్స్ టాకీసులో ప్రధాన మంత్రి నెహ్రూ అంత్యక్రియలు ఉరేగింపు న్యూస్ రీల్ చూపబడు చున్నది.
—డిలక్స్ ఫిల్మ్స్ విడుదల.

శనివారం
ఆసంత్ పౌదరాబాద్
అందాల సికింద్రాబాద్
మీ హృదయాలపై మీద మైన ముద్రవేసే మహత్తర చిత్రం!
మాగమనసులు
ఆటలు: 2-30, 6-15, 9-30

చాంద్రమానోధి సం॥ వైశాఖము॥ పంచమి
రా 11-34 రేవతి వ 3 46
ఉ శే వ 5-56 వరకు
మతత్రయ పంచమి
(శాలివాహన శకము: 16-8-1886)
6-6-1964 శని వారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
6 జూన్ 1964
శని వారము

చైనా-పోర్చుగల్ దౌత్య సంబంధాలు

—(o)—

బెర్లిన్ నుండి విడుదల అయిన ఒక వార్త ప్రకారము చైనా, పోర్చుగల్ దౌత్యసంబంధాలు త్వరలోనే యేర్పాటు కాగలవని తెలియు చున్నది. యీమధ్య బెర్లిన్‌లోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యొకరు లిస్బన్‌కు వెళ్ళినట్లును, డాక్టర్ సాలజారు ప్రతినిధి ఇంకొకరు పెకింగుకు వెళ్ళినట్లును యిదేవార్త తెలుపుచున్నది. మొత్తముమీద యీ విషయమై అధికార స్థాయిలో సంప్రదింపులు జరిగి ఒక అధికార నిర్ణయము త్వరలో ప్రకటితము కాగలదని విశదమగు చున్నది. ఈ వార్తను ధ్రువపరచుటకు తగిన ఆధారాలు గూడ కొన్ని కనుపించుచున్నవి. పెకింగువిశ్వవిద్యాలయము నుండి అంగోలా విద్యార్థులను కొందరిని వెళ్ళగొట్టినట్లు వెలువడిన వార్త ఈ విషయమును ఋజువు చేయుచున్నది. పోర్చుగల్‌తో దౌత్య సంబంధాలను సత్వరముగా యేర్పాటు చేసుకొనవలెనని చైనా కమ్యూనిస్టు నియంతలు మిక్కిలి కుతూహలముగా నున్నారని మరికొన్ని వార్తలు తెలుపుచున్నవి.

ప్రస్తుత పరిస్థితులలో చైనా నియంతలు యే పని చేసినప్పటికిని ఆశ్చర్యము కలుగుటలేదు. పదోవిధముగా కుట్రలు పన్ని పంచ రాజకీయాలలో ఒక విధమయిన స్థానము సంపాదించి తన ప్రయోజనాలను సాధించుకొనుటకు కమ్యూనిస్టుచైనా యెత్తుగడలు వేయుచున్నది. ఈ యెత్తుగడలు యెంతవరకు సఫలమగునో చూడవలసి యున్నది. నీతి నియమాలు అనుపదాలు చైనా నియంతల శబ్దకోశములో యెక్కడను కానరావని స్పష్టమగు చున్నది. కొంత కాలము క్రింద చైనా ప్రధాని చౌఎన్‌లై ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని కొన్ని రాజ్యాలలో పర్యటన గావించి అసత్యాలతో, కపట నాటకాలతో వారిని తనవలలో వేసుకొనుటకు పయత్నించినాడు. ఈప్రయత్నాలు చౌఎన్‌లై ఆశించినంతగా సఫలము కాలేదు. ఇందుకు బదులుగా కొన్నిచోట్ల ఆయనకు భంగభంగము గూడ అయినది. కొన్ని రాజ్యాల అధినేతలు స్పష్టముగా చైనావిధానాలు సరియైనవి కావని చౌఎన్‌లై గారవార్థము యేర్పాటుచేసిన సభల యందు ఉద్ఘాటించినారు. ఆసియా, ఆఫ్రికా రాజ్యాలను వలలో వేసుకొను ప్రయత్నాలు ఫలించనందున కొత్త కుట్రలను మరికొన్నింటిని చైనా నియంతలు పన్నుచున్నట్లు పైనపేర్కొన్న వార్తలు తెలుపుచున్నవి.

ఒకవైపున సామ్రాజ్యతత్వమును ఉపన్యాసాలలో ఖండించుచు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలను మోసము చేయు ప్రయత్నాలు గావించుచు మరొకవైపున కరడుగట్టిన సామ్రాజ్యతత్వానికి ప్రతినిధిగానున్న డాక్టరు సాలజారుతో అపవిత్రమయిన ప్రణయ సంబంధము కలిగించుకొనుటకు చైనానియంతృత్వము ప్రయత్నించుచున్నది. ఏరోటి వద్ద ఆ పాట పాడి స్వప్రయోజనాలకొరకు యెన్నికుట్రలనైనను పన్నుటకు వెనుదీయక, మిత్రులనినమ్మినవారిని విశ్వాసఘాతుకముగా వెన్నులో బొడుచుటకు సర్వదా సంసిద్ధముగా నుండు చైనా యెప్పుడు యే వేషము వేసినను యెవరికిని ఆశ్చర్యము కలిగించజాలదు. సర్వజనులను సర్వదా మోసగించుట సాధ్యము గాని పని. ఈ సాధ్యముగాని కార్యములో కమ్యూనిస్టుచైనా అపజయమును పొందుట తథ్యము. చైనా అసలు స్వరూపము ఇప్పటికే చాలమందికి అర్థమయినది. డాక్టరు సాలజారుతో మైత్రి చైనా నియంతల మనస్తత్వమును, కుట్రలను, యెత్తుగడలను మరింతగా ప్రపంచానికి స్పష్టము చేయగలదు.

దక్షిణ రాష్ట్రాలలో వినోద యాత్రికులు

న్యూఢిల్లీ, జూన్ 5

దక్షిణ రాష్ట్రాలలో ముఖ్యంగా మద్రాసు రాష్ట్రానికి వచ్చే విదేశ యాత్రికుల సంఖ్య ఎక్కువగా లేనందున ఆ విషయంపై ప్రభుత్వం విచారణ జరిపినదా అని లోకసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజబహదూర్ ఔనని సమాధానం చెప్పారు అయితే అధికారిశ్యాస విచారణ జరగలేదని, వినోద యాత్రిక వ్యవహారాల శాఖ తదవతదవకు పరిశీలనలు జరిపినదని, భారతదేశానికి వచ్చే విదేశ యాత్రికులలో నూటికి 80 మంది దక్షిణ రాష్ట్రాలకు కూడా వస్తున్నట్లు తేలినదని ఆయన సమాధానం చెప్పారు. విదేశ యాత్రికులు భారతదేశంలోని పరేవులో దిగితే ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలను వారు చూస్తారనీ రవాణా, వసతి, తదితర సౌకర్యాలు కొరత కొంత ఉత్తర భారతంలోవలె దక్షిణ ప్రాంతంలో హెచ్చుగా లేవనీ, విదేశాలలోని, స్వదేశంలోని భారత ప్రభుత్వ యాత్రా వ్యవహారాల శాఖ తగిన ప్రచారం చేస్తున్నదనీ శ్రీ రాజబహదూర్ చెప్పారు.

షేకబ్దుల్లా తూర్పు పాకిస్తాన్ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 5

షేకబ్దుల్లా ఆతుల్య ఘోష్‌తో తూర్పు పాకిస్తాన్ శాంతిశీకుల సమన్యను ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సామరస్యాన్ని సాధించడాన్ని గూర్చి 90 నిమిషాలసేపు చర్చించారు.

అబ్దుల్లా ఈ నెల 8వ తేదీ వెళ్ళినట్లు తాము తూర్పుపాకిస్తాన్‌ను పర్యటింప ఉద్దేశిస్తున్నట్లు తెలిపారు.

భారతశిక్షిత నర్సుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఈనెల 2వ తేదిన శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించడానికి జరిపిన సమావేశంలో గవర్నర్ సతీమణి శ్రీమతి పొన్నమ్మ శామపిళ్ళై ప్రసంగిస్తున్న దృశ్యం.

డా॥ లోహియా అవాకులు, చెవాకులు

న్యూయార్కు గోష్ఠిలో నెహ్రూను గురించి కావించిన వ్యాఖ్యలకు తీవ్ర నిరసన

లక్నో, జూన్ 5

స్వర్గీయ నెహ్రూను గురించి భారత సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా కావించిన రిమార్కులపట్ల అఖిలభారత సోషలిస్టు కార్యకర్తల సమ్మేళనం నాయకులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్‌లు తీవ్రంగా నిరసిస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ నెహ్రూను తాను సమర్థుడయిన నాయకుడుగా ఎన్నడూ భావించలేదనీ 1948 నుండి చూస్తే భారతదేశానికిగాని, ప్రపంచానికి గాని శ్రీ నెహ్రూవల్ల జరిగిన మేలు ఏమీ లేదనీ డా॥ లోహియా అమెరికాలో పర్యటిస్తూ వ్యాఖ్యానించి ఉన్నాడు.

డా॥ లోహియా కావించిన యీ వ్యాఖ్యను బట్టిచూస్తే వ్యక్తిగత విభేదాలు, విద్వేషాలవల్ల డా॥లోహియా ఆలోచనా శైలిరుళే మారిపోయినట్లు స్పష్టమవుతున్నదనీ శ్రీ నెహ్రూ అనుమించిన ఈ విషాద పరిస్థితిలో కూడా డా॥ లోహియా ఏవో అవాకులు చెవాకులు ప్రకటించి సంతృప్తి పడడం విచిత్రమనీ శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులు తమ ప్రకటనలో విమర్శించారు. చరిత్రను మత్స్యపరచ జూడడం ప్రజాస్వామిక విలువలన్నింటినీ కాలదన్నడమే కాగలదనీ డా॥ లోహియా వ్యాఖ్య మానవీయ ప్రవర్తనకు తీవ్ర విరుద్ధతను వెల్లడిస్తున్నదనీ శ్రీ చంద్రశేఖర్ ప్రభృతుల ప్రకటనలో ఉంది.

ప్రజాసోషలిస్టునాయకులు ఇప్పుడు డా॥ లోహియా ప్రకటనను తీవ్రంగా ఖండించడానికి ముందుకు రావాలనీ సోషలిస్టులలో చేతులు కలుపడానికి వారు చూపిన ఉత్సుకతను కొంత నిగ్రహంతో సమీక్షించుకోవాలనీ ఈ ప్రకటనలో సూచించ బడింది.

డా॥ లోహియా రాజకీయాభిప్రాయాలను గురించి ఏదోభిన్నపడాల్సిన అవసరమేమీలేదు స్పష్టంగానే ఆయన జన సంఘం వంటి అభివృద్ధి నిరోధక సంస్థలతో చేతులు కలుపడానికి సంసిద్ధతను వెల్లడించారు. అందువల్ల డా॥ లోహియా సుడి ఆతని పార్టీ నుండి ఏదో మేలుజరుగుతుందని పి.యస్.పి. ముఖ్యులు ఆశించడం వల్ల లాభము లేదు అని శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సోషలిస్టుపార్టీ ప్రజా సోషలిస్టు పార్టీల విలీనం తర్వాత ఏర్పడే నూతనపక్షానికి అధిపతికాగల డా॥ లోహియా న్యూయార్కు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించిన అభిప్రాయాలను నిర్దాక్షిణ్యపరిచి లాభంలేదనికూడా వీరు హెచ్చరించారు.

ప్రజాస్వామిక సోషలిస్టుల్ని అందరినీ సంఘటిత పరిచేందుకు ఉద్దేశించి జూన్ 10న హైదరాబాదు చేయబడిన అఖిలభారత సోషలిస్టు కార్యకర్తల సమ్మేళనానికి హాజరు కావలసిందిగా ప్రజాసోషలిస్టు కార్యకర్తలందరకూ విజ్ఞప్తి చేయబడింది.

కాంబోడియా, దక్షిణ వీట్నాంలకు సమితి ప్రతినిధి వర్గం

మొరాకో తీర్మానంపై భద్రతా సంఘ నిర్ణయం

న్యూయార్కు, జూన్ 5

కాంబోడియా, దక్షిణ వీట్నాంల మధ్య సరిహద్దు సంఘర్షణలు ఇకపై సంభవించకుండా జాగ్రత్తా చర్యలను సూచించేందుకు ఉభయదేశాలకు ముగ్గురు సభ్యులుగల ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘం నిన్న నిర్ణయించింది.

ఈ ప్రతినిధివర్గం నాలుగువారాల్లో తన నివేదికను అందజేయాల్సిందిగా ఆదేశించ బడింది.

కాంబోడియాపై దక్షిణ వీట్నాం, అమెరికాలు కలిసి దురాక్రమణ చర్యలకు పూనుకొంటున్నట్లు కాంబోడియా కావించిన ఫిర్యాదును సమీక్షించి భద్రతా సంఘం మొరాకో, ఐవరీకోస్టుదేశాలు సంయుక్తంగా ప్రతిపాదించిన సూచన ప్రకారం ప్రతినిధి వర్గాన్ని పంపాలని నిన్న నిర్ణయించింది.

ఈ తీర్మానం మొర్తంమీద అన్ని దేశాలూ ఓటుచేశాయి. ఒక విదారణా సంఘాన్ని వేయాలన్న పేరాపై ఓటింగ్‌లోమాత్రం రష్యా, చెకోస్లావేకియా ప్రతినిధులు పాల్గొనలేదు.

మలేషియా విఖరాగ్ర సమావేశం

ఒప్పందానికి ఇండోనీషియా మార్పులపట్ల టుంకు ఆక్షేపణ

కౌలాలంపూర్, జూన్ 5

మూడుదేశాల అధిపతుల శిఖరాగ్ర సమావేశానికిగాను విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఇండోనీషియా చేర్పిన కొత్తపేరానుగురించి ఫిలిప్పీన్స్ ప్రత్యేక ప్రతినిధి పాల్వెడార్ లోపెజ్ సందేహాన్ని తీర్చజాలక పోయాడని మలేషియా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ గతరాత్రి ప్రకటించాడు

మూడు రాజ్యాల శిఖరాగ్ర సమావేశపు సందర్భంలో చేర్పులు, మార్పులు ఉన్నట్లయితే ఒప్పందం చెల్లదేనని టుంకు హెచ్చరించాడు.

కువాయిట్‌లోని మాజీ భారత సైనికుని విరాళం

న్యూఢిల్లీ, జూన్ 5

భారతసైన్యంలో సైనికుడుగా పని చేసి రిటైరయి కువాయిట్‌లో వుంటున్న శ్రీ సి. వేలప్పన్ నాయర్, శ్రీ నెహ్రూకు నివాళిగా ఏప్పుడైనా చైనా వినియోగించాలని కోరుతూ శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక పౌండు విలువగల బ్రిటిషు పోస్టల్ అర్డరును విరాళంగా పంపారు.

ఆపోస్టలు అర్డరుతో జతపరిచిన లేఖలో ఆయన ఇలా వ్రాశారు. "శ్రీ నెహ్రూజీ భారతదేశానికి విదేశాలలో ముఖ్యంగా, అరబ్ దేశాలలో భారతదేశాన్ని నెహ్రూజీ భారతదేశం అంటారు. ఆమహనీయుని దర్శన భాగ్యం నాకు కలుగక పోయినా, దైవాంశ సంభూతుడైన ఆయన్ను కడుభక్తి విశ్వాసాలతో కొలిచే వాడిని ఆయన నిజంగా అవతార పురుషుడు."

భారతప్రజాసంక్షేమసాధన

శ్రీ శాస్త్రి నాయకత్వంలో సాధ్యమని శ్రీమతి సిరిమావో

కొలంబో, జూన్ 5

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే లాల్ బహద్దుర్ శాస్త్రికి అభినందనల సందేశాన్ని పంపుతూ మీసమర్థమైన నాయకత్వంలో భారతదేశము శాంతిస్నేహము మరియు ప్రజాసంక్షేమంలో పురోగమించాలని కాంక్షించారు. శ్రీలంక నెహ్రూపర్యవర్తనవిధానాలసమర్థవంతముగా ఆచరణలో శ్రీ శాస్త్రి పెట్టగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు వీరు.

శ్రీ శాస్త్రిని ఈమధ్య తాము ఢిల్లీలో కలువడాన్ని శ్రీమతి బండారునాయకే ప్రస్తావిస్తూ సమీప భవిష్యత్తులో విరిగిశాస్త్రిని కలువడానికి ఎదురుచూస్తున్నామన్నారు. ఇండియా సిలోన్‌లమధ్య పరిశాలంగా ఉంటున్న స్నేహ సుహృద్భావాలు శ్రీ శాస్త్రి నాయకత్వంలో అభివృద్ధి చెందగలవని ఆశించారు

ఫరూఖుఅలీమాస్కో ప్రయాణం

హైదరాబాదు, జూన్ 5

ప్రముఖ భారతీయ చదరంగపు క్రీడా నిపుణుడు ఫరూఖుఅలీ నిన్న ఢిల్లీ మీదుగా మాస్కోకు విమానంలో వెళ్ళాడు. ఆయన రష్యాలో జూన్ 12 నుండి ప్రారంభమయ్యే ఆసియా అంతర్జాతీయ చదరంగపు ఛాంపియన్ షిప్పు పోటీల్లో పాల్గొంటాడు. ఢిల్లీ నుండి ఆయనరేపు బయలుదేరుతాడు.

కర్నూలు పట్టణ పరిస్థితి

కర్నూలు, జూన్ 5

కర్నూలు పట్టణంలో ముందు అనుమతి లేకుండా సభలు సమావేశాలు ఊరేగింపులను ఆయుధాలు పట్టుకొని తిరుగడాన్ని పోలీస్ డిప్యూటి సూపరింటెండెంట్ నిషేధించారు

స్థానిక తుంగభద్ర పరిశ్రమ కార్మికులు గత సోమవారం నుండి సమ్మె జరుపుతున్నందున ముందు జాగ్రత్తగా ఈ ఉత్తర్వు చేయబడింది.

న్యూయార్కు ప్రపంచ మేళాలో భారతీయ సరుకుల అమ్మకం

కనీసం పదికోట్లు ఉండగలదని శ్రీ షా అంచనా

న్యూఢిల్లీ, జూన్ 5

న్యూయార్కులో రెండేళ్ళ పాటు సాగే ప్రపంచ మేళాలో భారతీయ వస్తువులు, ఉత్పత్తుల అమ్మకము కనీస పక్షాన దాదాపు 10 కోట్ల వరకూ ఉండవచ్చునని అంచనా వేయబడుతున్నదని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయిషా వెల్లడించారు.

ఇప్పటికే కోటిరూపాయల విలువగల సరుకు అమ్మకానికి బుక్ అయినట్లాయన చెప్పారు.

కాశ్మీర్‌లో పంచాయత్ ఎన్నికలు

ఈసంవత్సరం నవంబరు డిసెంబరుల్లో నిర్వహణ

శ్రీనగర్, జూన్ 5

జమ్మూ-కాశ్మీర్‌లో పథకాన ఓటింగ్ పద్ధతిని 900 పంచాయతులకు ఈ యేడాది నవంబరు-డిసెంబరుల్లో ఎన్నికలు జరుపబడతాయి.

ఇటీవల జరిగిన బి. డి. ఓల సమావేశంలో కాశ్మీరు రిజెన్యూ మంత్రి సయ్యద్ మీర్‌ఖాసిం ఈప్రకటన చేశారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నాడు. మొదటి సారిగా రహస్య ఓటింగ్ పద్ధతి 8 జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకుల్లో ప్రయోగ పూర్వకంగా ప్రవేశపెడ్తారు. అది విజయవంతమైతే విస్తరించ బడుతుంది.

శాంతివనం

మద్రాసు జూన్ 5

స్వర్గీయ నెహ్రూకాయానికిదహన సంస్కారాలు జరిగిన శాంతి ఘట్టాన్ని ఇకపై "శాంతివనం" అని పిలువాలని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం విన్న పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు. ఆ ప్రాంతాన్ని ఒక ఉద్యాన వనముగా మార్చడానికి ఢిల్లీ అధికారులు ఖాళీస్తున్నారట. ఇప్పటికికూడా వేలాదిప్రజలు నెహ్రూ అంత్యక్రియల ప్రదేశాన్ని, నివాసగృహాన్ని సందర్శించి భావాంజలి సమర్పిస్తున్నారని శ్రీ భక్తవత్సలం అన్నారు.

భారత ప్రధాని హోదాలో శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి ఆగస్టులో మదరాసు రావచ్చుననికూడా శ్రీ భక్తవత్సలం ప్రస్తావించారు.

తిరుపతిలో ఆధునిక కోళ్ల పరిశ్రమ

ఆంధ్ర వెటర్నరీ కాలేజిలోని 40 మంది విద్యార్థులకు రు. 1500 చొప్పున ఆదాయం

తిరుపతి, జూన్ 5

తిరుపతిలో ఆంధ్ర వెటర్నరీ కాలేజీలో కొత్త పద్ధతిలో కోళ్ల పెంపకం పథకం ఒకటి అమలు జరుపబడుతున్నది. "చదువుకుంటూనే సంపాదించుకొనటానికి" విద్యార్థులకు అవకాశం ఇచ్చే ఈ పథకాన్ని ఒక అమెరికన్ నిపుణుడు రూపొందించగా అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సహాయ సంస్థ-యు. ఎస్. ఏ. ఐ. డి- తోడ్పాటుతో ఆంధ్ర వెటర్నరీ కళాశాలలో విద్యార్థులు దీనిని నిర్వహిస్తున్నారు. ఈ పరిసర గ్రామాల రైతులలో కూడా ఈ పథకం ఆసక్తి కలిగిస్తున్నది.

ఈ కాలేజీలో మూడో సంవత్సరం కోర్సు చదువుతున్న 40 మంది విద్యార్థులు దీనిని అమలు జరుపుతున్నారు కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ-అమెరికా-డీన్ డాక్టరు గ్లెన్ బెక్-ఈయన 1964 ఫిబ్రవరి 14 నుంచి తిరుపతిలో ఆంధ్ర వెటర్నరీ కాలేజీలో యు.ఎస్. ఏ ఐ డి పనుపు నవచ్చి వ్యవసాయ శాస్త్రసలహాదారుగా పనిచేస్తున్నారు-ఈ పథకానికి ప్రారంభోత్సవంచేశారు.

ఈ పథకం నిర్వహణకు యు. ఎస్. ఏ ఐ.డి. సంస్థ ధన సహాయం చేసింది తిరుపతి కాలేజీ, కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ సహకారంతో ఈ పథకాన్ని నిర్వహిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో యు ఎస్.ఏ ఐ.డి. పనుపున వచ్చి వ్యవసాయ విస్తరణ సలహాదారుగా పనిచేస్తున్న శ్రీ వారెన్ ప్రాల్ ఈ పథక నిర్మాత.

ఈయన ప్రధానకార్యస్థానం హైదరాబాదులో ఉంది.

ఆంధ్రవెటర్నరీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ పి-ఎస్- రాజులు, వెనిటిక్సు శాఖ అధిపతి డాక్టర్ వి- కాలకృష్ణారెడ్డి ఈపథకనిర్వహణను అజమాయిషీ చేస్తుంటారు.

యు- ఎస్- ఏ- ఐ- డి- ఈ పథకం నిమిత్తం విద్యార్థులకు 50,000రూపాయల స్వల్పకాలిక ఋణం ఇచ్చింది-దీనితో కోడిపిల్లలను, వాటికి కావలసిన మేత,ఇతరసరంజామాకొన్నారు-ఈ కార్యక్రమం క్రింద ఈ విద్యార్థులకు ఒకరోజు వయస్సుగల 9 వేల అర్బర్ ఏకర్ రకం కోడి పిల్లలను యు-ఎస్-ఏ-ఐ-డి- అందజేసింది.

ఈ40మంది విద్యార్థులు 10బృందాలుగా ఏర్పడి ఒక్కొక్క బృందం ఒక కోళ్ళ గూటిని నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కకోళ్ళగూడు 1080చదరపు అడుగులుంటుంది. ఒక్కొక్కదానిలో 900 కోడిపిల్లలుంటాయి. ఒక్కొక్క గూటినిర్మాణానికి 1000 రూపాయల దాకాఅయింది. ఈ గూటిలో కోళ్ళకు నీరూ, మేత పెట్టే ఏర్పాట్లున్నాయి, మేత ఉండే గదిలో మిశ్రమాహారం తయారుచేసేసాధనం, గుడ్లునిల్వచేయడానికి సమశీతలీకరణ ఏర్పాటుగల గది ఉన్నాయి.

ఈపథకంలో ఒకకొత్త అంశం ఏమిటంటే కోడిపిల్లలకు రకరకాల మేత పెట్టి ఏది మంచిదో పరిశీలించటం. ఒక్కొక్కబృందం విద్యార్థులు ఒక్కొక్కరకం మేతపెడతారు. పాలపొడి, చేపపొడి, తవుడు, వేరుసెనగ పిట్టు వేరువేరుపాళ్ళలో కలిపి మిశ్రమాహారము తయారుచేస్తారు. ఈవివిధరకాల మేతపెట్టి కోడిపిల్లలలో శరవేగ తేడాలను పరిశీలిస్తారు. పెంపు ఎంతశాతానికి గుర్తిస్తుకవచ్చాయి. ఏరకం మేత చౌక, ఏమేతతిన్న కోళ్ళు ఎక్కువకాలము జీవిస్తాయి వంటి ఎక్కువ గుర్తిస్తు పెడతాయి వగైరా సమాచారం వీరు సేకరిస్తారు.

ఈ పథకాన్ని పూర్తిగా విద్యార్థులే నిర్వహిస్తున్నారు. వీరికి అందజేయబడిన ఈ కోడిపిల్లలకు రాణిఖేత్ జీవ అరికంటకుండా టీకాలు వేశారు- యిది చాల దారుణమయిన జబ్బు. మళ్ళా ఈ కోడిపిల్లలకు 8 వారాల ప్రాయంలో మరో సారి టీకాలు వేశారు.

వచ్చేజులై నెల నాటికి 5,000 పుంజులు అమ్మకానికి సిద్ధంగా ఉంటాయని అంచనావేస్తున్నారు. వాటిలో కొన్నిటిని స్థానికంగా రైతులకు అమ్ముతారు. మిగతా వాటిని మదరాసు, పూనా నగరాలలో అమ్మకానికి పంపుతారు.

పెట్టలు, అలైవాటికి గుడ్లకు వస్తాయి. ఇవి 1965 మే వరకు 6 00,000 మొదలు 7,00,000దాకా గుడ్లు పెడతాయని, 5,000 కి లోగ్రాముల మాంసం వీటినుంచి లభిస్తుందని అంచనా. వీటి అమ్మకాల వల్ల 1,80,000 రూపాయలు దాకా వరుమానం ఉంటుంది. ఇందులో పాల్గొంటున్న ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున ఆదాయం వస్తుందను కొంటున్నారు.

బంగారుఆభరణాల పరిమితి విధింపుఉద్దేశమేమీ లేదట

న్యూఢిల్లీ, జూన్ 5

బంగారు అభరణాలపై పరిమితి విధించే ఉద్దేశం ఇప్పుడేమి ప్రభుత్వానికి లేదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న లోకసభలో చెప్పారు.

బంగారం కుప్రటోలు బిల్లును పార్లమెంటు ఉభయసభల సంయుక్త కమిటీకి నివేదించడానికి ప్రతిపాదన తెస్తూ శ్రీ భగత్ నిర్దేశించబడిన పరిమితిని మించి బంగారు ఆభరణాలు సేవాటిని ప్రభుత్వానికి వెల్లడించవలసిందని కోరేఅధికారం ఈ బిల్లుద్వారా ప్రభుత్వానికి ఉండగలదనారు ఇటువంటి అధికారం ప్రభుత్వం వినియోగించుకోనేట్లయితే గృహిణిని ఇబ్బంది పెడతారనే సందేహానికి ఆస్కారంలేదన్నారు. బంగారం ఆభరణాలకు ధనం పెట్టుబడిని నిరుత్సాహపరిచి ఇతర సాంఘికార్థిక ప్రయోజనాలకు ఆపెట్టుబడుల్ని ప్రోత్సహించడమే ఈబిల్లు ఉద్దేశమన్నారు-

నాగ తిరుగుబాటు దారుల సమస్య

న్యూఢిల్లీ, జూన్ 5

ప్రధానిత్రప్రధాలాల్ బహద్దుర్ శాస్త్రిని విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి ఎస్. సి జామీర్ కలసి నాగ తిరుగుబాటుదారులసమస్య శాంతియుతపరిష్కారానికై జరుగుతున్న కృషిని వివరించారు జామీర్ యిదే సందర్భంగా వరికొన్ని రోజులకు శ్రీ శాస్త్రిని కలువగోరు

నాటుబాంబు పేలి ఇద్దరికి గాయాలు

హైదరాబాదు, జూన్ 5

ఎలుగులబంటును చంపడానికై ఉంచిన నాటుబాంబు పేలి కడప జిల్లా ఉమ్మపల్లిలో ఇద్దరు గాయపడినారు. ఈ సంఘటన గత మంగళవారము జరిగింది

ఒక పొలంలో యల్లారెడ్డి అనుతను గడ్డికోస్తుండగా ఈబాంబు పేలి ఆతనికి ఆతనిచెంట ఉన్న ఒకబాలునికి గాయాలు తగిలాయి.

తలమంచి పంచాయతి ఎన్నికలు నిలుపుదల

ఇరువర్గాలమధ్య ఘర్షణ, పోలీసు లాఠీఛార్జి, 77గురి అరెస్టు

నెల్లూరు, జూన్ 5

నెల్లూరుకు 8మైళ్ళ దూరాన గల తలమంచి గ్రామంలో పోలీసులపై రాళ్ళు రువ్విన జనసమూహాన్ని చెదరగొట్టడానికి నిన్న పోలీసులు ముందు లాఠీఛార్జి జరిపి ఆనంతరం టూటాలు లేకుండా తుపాకులు పేల్చారు.

ఈసంఘటన సందర్భంగా 77మ దిని కస్టడీలోకి తీసుకున్నారు.

తలమంచి పోలింగ్ బూత్‌వద్ద బందోబస్తు డ్యూటీలోఉన్న పోలీసులు పంచాయతి ఎన్నికల్లో పోటీచేస్తున్న ఇరువర్గాలవారు ఘర్షణకు దిగగా జోక్యం తీసుకున్నారు పరిస్థితి అదుపుతప్పి పోతున్నందున పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఇన సమూహం ఉద్రిక్తమై పోలీసులమీద, పోలింగ్ బూత్‌మీద రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. అప్పుడు భయపెట్టే నిమిత్తం పోలీసులు టూటాలు లేకుండా తుపాకులు కాల్చారు.

ఈపరిణామాల్లో తలమంచి పంచాయతి ఎన్నికలు నిలిపివేయబడ్డాయి. శాంతిభద్రతల పోషణకై గ్రామంలో సాయుధ పోలీసు దళాలు నిలుపబడ్డాయి.

రాష్ట్ర సహకార బ్యాంకు సిబ్బంది యూనియన్ ఎన్నికలు

హైదరాబాదు, జూన్ 5

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు సిబ్బందియూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 4న జరిగి ఈ దిగువ కార్యవర్గంఎన్నికైంది:

పి. అమరేంద్ర నాయుడు - అధ్యక్షుడు-; ఎల్. కె. శంకరన్-ఉపాధ్యక్షుడు-; ఎస్. వి. డి. శామ్యూల్ -ప్రధాన కార్యదర్శి-; కె. రాంచంద్రరావు-సంయుక్త కార్యదర్శి-; బి. కె. వర్మ-కోశాధికారి-; పి. వరసింహారెడ్డి; జి. లక్ష్మయ్య; ఎం. వీరయ్య; ఎస్. కె. కులకర్ణి; కృష్ణమూర్తి;మహ్మదలీ

మే 27 న జరుగవలసిన ఈ సమావేశం శ్రీ నెహ్రూ అస్తమయంవల్ల వాయిదా పడింది. నిన్న సంతాపసూచకంగా నిమిషం మౌనంపాటించబడింది.

ప్రతులను తయారుచేసే యంత్రం

లండన్, జూన్ 5

అధికార పత్రాల ప్రతులను సులభంగా, త్వరగా తయారు చేయడానికి ఉపయోగపడే కొత్త యంత్రాన్ని బ్రిటన్‌లో ఇప్పుడు తయారుచేస్తున్నారు. ఈయంత్రంతో తెలుపు నలుపులలో లేదా రంగులలో ప్రతులను తయారుచేయవచ్చు.దీనితో టైప్ చేసిన పత్రాలకూ, చేతో వ్రాసిన పత్రాలకూకూడా ప్రతులను తయారు చేయవచ్చు.

హయాత్‌నగరు పంచాయతిసమితి

21 గ్రామాలో సర్పంచుల ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, జూన్ 5

హయాత్‌నగర్ పంచాయతిసమితి కింది 41 గ్రామపంచాయతుల్లో 21 పంచాయతులకు ఎన్నికలు ఏకగ్రీవముగా జరిగాయి.

ఏకగ్రీవఎన్నికలుజరిగిన పంచాయతులకుఎన్నికైన సర్పంచులవివరాలుఇవి

ఆనాజీపూరు: పి. మైసయ్య, అంబర్ పేట: సి. నరసింహారెడ్డి, హయాత్‌నగరు: బి. సుదర్శన్ రావు, తుర్కయాంజాల్: దానగోని



హైదరాబాద్-ఎ

ఆదివారం జూన్ 7

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని (విజయవాడ నుండి కిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 అమరవాణి, 7-45 పాండురంగ పరాటే: నిశార్, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం: ఎస్. జానకి, వి. సరళ, 8-30 పాండురంగపరాటే: నిశార్, 8-45 పిల్లలకు పాటలు 9-00 వాతావరణ సూచన, బట్టో కేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగంసంగీత్, 2-10 ఉ-వా, 2-30 బాలవినోదం, 3-00 నాటిక [విజయవాడ నుండి కిలే], 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 ఆటల సమీక్ష (ఉర్దూ), 7-25 విరామ సంగీతం, 7-30 అభిజ్ఞుల అభిప్రాయం, 7-45 చిత్రసీమ, 8-15 ఎస్. వి. అయ్యరు, 8 25 విరామ సంగీతం, 8-30 పాండురంగ పరాటే: నిశార్, 8-45 ప్రసంగం (ఉర్దూ), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో, 9-45 హైదరాబాదు బి వలె, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89 42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

కొత్త రెసిడెన్షియల్ పాఠశాల

7-1-46 ఆమీర్ పేట, హైదరాబాద్

ఉత్తమ బోధన, చక్కని క్రమశిక్షణ, మంచి పైన్ సింగ్ ఏర్పాటుబడుతుంది. బాలురు, బాలికలకు హాస్టల్ సౌకర్యం కలదు. 1 నుండి 6 స్టాండర్డు వరకు అడ్మిషన్లు కలవు. మిగతా వివరములకు ప్రిన్సిపాల్‌తో సంప్రదించవలెను.

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజి

హెడ్డాఫీసు: జాంబాగ్, హైదరాబాద్-12

బ్రాంచి: అన్వరుల్ ఉలూమ్ ఎమ్. పి. స్కూల్ బిల్డింగ్, నాంపల్లి, హైదరాబాద్.

ఆంధ్ర, అలీఘడ్ మెట్రిక్: ఇంగ్లీషు, ఉర్దు, తెలుగు, హిందీ బోధనా భాషలు

ఎమ్. పి. ఇంటర్ (ఆర్ట్సు అండ్ కామర్స్) - ఇంగ్లీషు, హిందీ బోధనా భాషలు.

ఎమ్. పి. హయ్యర్ సెకండరీ (P. U. C.) - ఇంగ్లీషు, ఉర్దు, హిందీ బోధనాభాషలు.

బి. కామ్. - అకౌంట్స్, స్టాటిస్టిక్స్, ఎకనమిక్స్.

బి. ఎ. బి. ఎస్ సి. - ఇంగ్లీషు, జనరల్ ఎడ్యుకేషన్, లెక్కలు, ఫిజికల్, బయోలాజికల్ సైన్సులు.

ఐ. సి. డబ్ల్యు. ఎ. - కంపెనీ కార్యదర్శుల పరీక్ష మరియు C. A. I. I B లేబొరేటరీ సౌకర్యములు

పోస్టల్ ట్యూషన్ మరియు అఫిలియేషన్

నోటు:- వివరములకు హెడ్డాఫీసుకు మనియార్డర్ ద్వారా 0-50 న.పై సంపండి.

దేశీయ మల్టి కోర్సు ఇన్‌స్టిట్యూట్‌లో సమ్మేళనంతో చేరండి

ఎమ్. ఎ. బసిత్, M. Com; LL. B ప్రిన్సిపాల్.

ప్రకటన

బిన్నీ వస్త్రమునకు ప్రత్యేకించబడిన షాపు

షో బోట్

9-6-64 ఉ॥ 10-00 గంటలకు ప్రారంభించబడును

ఎ. సింగ్ బోర్డు కార్యాలయం ఎదుట, బషీర్ బాగ్.

A.A

30 సం॥ల అనుభవం

అనేకవేల మందికి బాగుచేసినాము

వరి బీజము (బుడ్డు) బోదబుడ్డ వ్రోధులకు

ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.

వివరములకు:

రే అండ్ కో (రిజస్టర్డు)

అనురత్రి, నయా బస్ డిపో వద్ద, గౌలిగుడా హైదరాబాదు. ఫోను: 42870

శ్రీ శాస్త్రితో చర్చలకు అయూబ్ కుతూహలం

ఉభయ దేశాల మధ్య సత్సంబంధాల ఒప్పందము కుదరాలని పాక్ అధ్యక్షుని తలంపు

రావల్పిండి, జూన్ 5

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యనున్న హిత స్నేహ సంబంధాలే పరస్పర వైన వృద్ధికి అవసరమైనవి కనుక ఆ సంబంధాలేర్పడే వరకూ ఆగకుండా ఈలోగా ఉభయ దేశాల సత్సంబంధాలకు అనువుగా ఒక ఒప్పందము అమలు జరుపుకుంటే బాగుంటుందని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భావిస్తున్నాడని ఒక పాకు అధికార ప్రతినిధి నిన్న వెల్లడించాడు.

అయూబ్‌ఖాన్ ఈనెల భావించిన రేడియో ప్రసంగముపై వ్యాఖ్యానిస్తూ ఆ అధికార ప్రతినిధి ఈ సత్సంబంధాల ఒప్పందానికిగాను కాశ్మీరు వ్యవహారములో ఏకొద్దిగా నైనా భారత ప్రాతిపదిక విధానములో మార్పు గోచరించడము అవసరమని అయూబ్ పరక్షు పెడుతున్నట్లు పేర్కొన్నాడు కూడా. అయూబ్ రేడియో ప్రసంగాన్ని భారత మాజీ ప్రధాని శాస్త్రి కాంగుందని వ్యాఖ్యానించినవారు.

పాకిస్తాను, భారత దేశాలలో పరస్పర విరుద్ధ విద్వేష ప్రచారము ఈ మధ్య అతిస్థాయికి చేరుకుంటున్నందుకు అయూబ్ ఆందోళన చెందుతున్నాడట. ఈధోరణి తప్పించి ఉభయ దేశాల సమాన సమస్యలపట్ల దృష్టి మళ్ళించాలని అయూబ్ తలపోస్తున్నాడట.

శామన్ వెల్లు ప్రధానుల సమావేశము సందర్భముగా లండన్‌లో శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి, అయూబ్ ఖానులు సమావేశమైనప్పుడు కాశ్మీరు విషయాలు ఆలించే వీలు లేక పోయినా పరస్పరావగాహనకు ఈ సమావేశము దోహద పడగలదని భావిస్తున్నారు. కాశ్మీరు వ్యవహారములోను ఇండియా నుండి పాకిస్తాన్ వలస దారులు గెంటివేత విషయములోను ఇండియా ఎంత వరకూ రాజీ దృక్పథానికి రాగలదో శ్రీ శాస్త్రితో చర్చల సందర్భముగా అయూబ్ ఖాన్ ప్రయత్నిస్తాడని కూడా అనుకుంటున్నారు. కాగా లండన్‌లో జరుపుకి సమావేశానికాని యూబ్‌ఖాన్ సంతోషము వ్యక్తపరస్తున్నట్లు అయూబ్ ప్రతినిధి ఒకరు అన్నాడు.

ఈ సమావేశములో ఒక సామరస్య ధోరణి వ్యక్తమైతే ఉభయ లూ ఢిల్లీలో వచ్చే ఆగస్టు - సెప్టెంబరు మాసాల్లో సమావేశమయ్యే అవకాశము ఉండగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు

కాశ్మీరు వ్యవహారం: ఇరాన్‌రాజు భావం

న్యూయార్కు, జూన్ 5

కాశ్మీర్ వ్యవహారంపై ఇండియా-పాకిస్తాన్‌లమధ్య వివాదం బహుకాలముగా సాగుతున్నదనీ ఇదికారణంగా ఉభయదేశాలప్రజలూ పోరాడుకోవడము చూస్తుంటే జాలిగొలుపుతున్నదనీ ఉభయదేశాలూకలిసి ఈ వివాదము పరిష్కరించుకొని ఇతర ప్రమాదాలను ఎదుర్కొనానికి సంసిద్ధమై నిలువాలనీ ఇరాన్‌రాజు పాహ్లవి నిన్న ఇక్కడ విలేఖరులగోష్ఠిలో అన్నాడు.

ఇతర ప్రమాదాలంటే చైనా ప్రమాదమాఅని ప్రశ్నించగా ఇరాన్ రాజు అవునన్నాడు.

ఇరాన్‌రాజు పా న్యూయార్కు మీదుగా వాషింగ్‌టన్ వెళ్ళాడు.

కాశ్మీర్ వ్యవహారంలో రష్యాకు ఎట్టి స్వార్థప్రయోజన కాంక్షగాని లేనట్లు తాను భావిస్తున్నానని కూడా ఇరాన్ రాజు అన్నాడు.

దేశంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

న్యూఢిల్లీ, జూన్ 5

హైస్కూలు, కళాశాల అధ్యాపకుల నిమిత్తం ఈ సంవత్సరము నిర్వహించే వేసవి విజ్ఞాన శిక్షణశిబిరాల కార్యక్రమంలో పాల్గొనడానికి 50 మంది అమెరికన్ శాస్త్రవేత్తలు ఢిల్లీ వచ్చారు. ఈ సంవత్సరం దేశంలోని వివిధ విశ్వవిద్యాలయ కేంద్రాలలో జూన్ 8 నుంచి జూలై 15 వరకూ మొత్తం 32 విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తారు. మొత్తం 2,000 మంది అధ్యాపకులు వాటికి హాజరవుతారు.

సెకండరీ పాఠశాలలలో శాస్త్రవిషయాలు బోధించే అధ్యాపకులకు 16 శిక్షణశిబిరాలు, కళాశాల అధ్యాపకులకు 16 శిబిరాలు నిర్వహిస్తారు మరో నాలుగు ఉన్నత విద్యాశిక్షణ శిబిరాలుకూడా పనుటాయి. కళాశాల అధ్యాపకుల శిబిరాలలో పాల్గొనడానికి వచ్చే అమెరికన్ శాస్త్రవేత్తలు జూన్ 4 వ తేదీన ఆ సంస్థల డైరెక్టర్లతో చర్చలు జరిపారు

సెహూరి చిత్రాభస్మం

న్యూఢిల్లీ, జూన్ 4

12వ తేదీన ఉదయము 8 గంటల నుండి 12 గంటల వరకు ఐ. ఎ. ఎఫ్ విమానం భూమికి వెయ్యి అడుగుల ఎత్తున ఎగురుతూ నెహూరి చిత్రాభస్మాన్ని చేతపు వివిధ భాగములపై వ్యవసాయ క్షేత్రాలపై చల్లగలదు

కీ॥ శే॥ నెహూరి తమ చిత్రాభస్మాన్ని ఈ విధంగా తల్లి మాతృభూమిలో లీనంచేయబడవలెననని తమ వీలు నామాలో కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ చిత్రాభస్మాన్ని నాగార్జునసాగర్ వద్ద విమానం నుండి పేర్యభూములపై చల్లుతారు.

దుర్గాపూర్‌లో అలాయ్ ఉక్కు కర్మాగారం

న్యూఢిల్లీ, జూన్ 5

దుర్గాపూర్‌లోని అలాయ్ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి తొలిదశ ఈ సంవత్సరాంతములో అందుకుంటుంది 1966-67లో ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తికి చేరుకోగలదు. మైసూర్ అరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ భద్రావతిలో ప్రత్యేకరకం ఉక్కు ఉత్పత్తి ఈపుడు పారంభమై పూర్తి ఉత్పత్తి 1966-67 అందుకుంటుంది. భిలాయ్‌లో కొద్దిమోతాదుల్లో ప్రత్యేకరకం ఉక్కు తయారవుతున్నది.

గ్రామసీమలకు సమాచారం తెలిపే వార వార్త లేఖలు

తిప్పూరు (మైసూరు), జూన్ 5

ఒక అమెరికన్ సాంఘికశాస్త్రవేత్త ఆయనసతికలిసి మైసూరు రాష్ట్రములో తిప్పూరులో తలపెట్టిన ఒక పథకంక్రింద గ్రామీణులతో ఉత్తరప్రత్యుత్తరాలకు జరిపే వారవార్త లేఖ ఎంత ఉపయోగమో రుజువుపరచింది.

స్థానిక కళ్ళతరు కళాశాలలో విజిటింగు ప్రొఫెసర్లుగా పని చేస్తున్న ప్రొఫెసర్ సీల్డన్ మెనేఫి, శ్రీమతి అడీ మెనేఫి గత విద్యా సంవత్సరంలో పని చేశారు. వీరుచేసినతతంత్రయోగం భారత దేశంలో సామాజికాభివృద్ధి కృషిలో ఉపయోగపడవచ్చు.

తిప్పూరు తాలూకాలోని గ్రామాలకు జిల్లాకు తెవలప్ మెంటు అధికారు వారంవారం కన్నడంలో ఒక వార్తా లేఖ పంపుతు డేవారు. ఈ ప్రయోగం ఆరునెలలు జరిపారు. చౌకలో వైర్లెస్ స్టేషనుల్ చేసిపంపినతతలేఖ గ్రామస్థులు అనేక విషయాలు తెలుసుకోటానికి తోడ్పడింది.

మొదటతతతాలూకా సాంఘికశాస్త్ర విద్యార్థులు గ్రామీణులలో లోక పరిజ్ఞానం ఎంతవుందో విషయాలు వారికి ఎంతవరకు తెలుస్తున్నాయో తెలుసుకొనడానికి నాల్గు గ్రామాలలో పరిశీలన జరిపారు ఆ తరువాత మూడు నెలలపాటు "గ్రామసమాచార్" అనే ఈవార్తాలేఖను మూడు గ్రామాల వారికి పంపించారు. నాలుగవ గ్రామం అజమాయిషీ గ్రామంగా పనిచేసింది. మూడోనెల చివరలో మళ్ళా విద్యార్థులు వెళ్ళి ఆ గ్రామాలలో విషయ పరిజ్ఞానం ఎట్లా ఉందో పరిశీలించారు. ఇందుకు మరొక ప్రశ్నావళి తయారు చేశారు.

ఈమూడు గ్రామాలలో నాల్గవ (అదుపు) గ్రామంలోకంటే ఎక్కువ తెలివిడి ఉన్నట్టు తేలింది. ఇందుకు ముఖ్యకారణం గ్రామసమాచార్ అని కూడా తేలింది. ఈ వార్తా లేఖ చదువుకొన్నవారికేగాక, చదువురానివారికి కూడా ఉపయోగపడింది. వారు చదువగావిని విషయాలు తెలుసుకొన్నారు.

కనుక సామాజికాభివృద్ధి కార్యక్రమాలవంటి వాటికి ఈ రకమైన వార్తాలేఖలు చాల లాభదాయకమని శ్రీమెనేఫి తన నివేదికలో తెలిపారు.

తిప్పూరుగ్రామాలు కార్యాలయం నుంచి ఇట్లా వార్తాలేఖను ఇంకా పంపుతూనే ఉన్నారని ఆయన నివేదికలో తెలిపారు.

శ్రీమెనేఫి తిప్పూరు రావటానికి ముందు అయిదేళ్ళు అమెరికా ఫెడరల్ ప్రభుత్వం కాలిఫోర్నియారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సాంఘిక పరిశోధన పథకాలలో పనిచేశారు. అందకు ముందు 20ళ్ళ పాటు పాఠశాలయుడుగా పనిచేశారు. వీరుకొన్నిపుస్తకాలు పరిశోధన నివేదికలు రచించారు. శ్రీమతి మెనేఫి అమెరికన్ రివర్ జూనియర్ కళాశాల -నాకమెంటో-అధ్యక్షురికి సహాయకురాలుగా ఉండేవారు. వీరువచ్చే మాసం స్వదేశానికి వెళ్లుతారు. వీరిస్థానం కాలిఫోర్నియా రాష్ట్రంలో ఫేక్ కిక్సు.

దేశంలో టైర్లు, ట్యూబుల కొరత లేదు

లోక సభలో శ్రీ నిత్యానంద కానుంగో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 5

దేశంలో మోటార్లు, లారీలు, బైసికిళ్ళకు కావలసిన టైర్లు ట్యూబుల కొరత ఏమీ లేదని నేడు వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానందకనుంగో నేడు లోక సభలో తెలిపారు. పైగా మోటారు టైర్ల విషయంలో అవసరాలకు మించిన ఉత్పత్తి ఉన్నందున రేట్లు తగ్గుతున్నాయనికూడా ఆయన అన్నారు.

పంజాబ్ కొండల తైల వర్ణ చిత్రాలు

లండన్, జూన్ 5

లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియములో పంజాబ్ కొండల తైల వర్ణ చిత్ర ప్రదర్శనను చూచేందుకు చాలా మంది వస్తున్నారు 17,18 శతాబ్దాల ఇతివృత్తంగల ఈబొమ్మలలో మూడు రీతులు- బసోహ్లి, గులేర్, కాంగ్రా ఉన్నవి

కృష్ణకథను వివరించే వర్ణచిత్రాలను లండన్ లోని విక్టోరియా ఆల్బర్టు మ్యూజియమ్‌లో చూపిస్తున్నారు వీటిలో కొన్ని బొమ్మల ప్రతులను లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వ స్టేషనరీ కార్యాలయం పునర్ముద్రించినది. కావలసినవారు బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వేసెస్, కాంతిసర్, దాణక్యపురి, న్యూఢిల్లీ 21 కి వ్రాసి తెప్పించుకొనవచ్చు.

అబ్దుల్ కలీం వకీల్ మృతి

సిద్దిపేట, జూన్ 5

సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యులు కీ॥ శే॥ శ్రీ అబ్దుల్ కలీం వకీలు ఈ నెల 2 వ తేదీన పరమపదించినమూలాన సంతాపసభ జరుపబడింది.

నియోజకవర్గాల పునర్విభజన

1965 ఆఖరుకు పూర్తి కాగలదని శ్రీ ఎ. కె. సేన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 5

అన్నిరాష్ట్రాల్లోనూ యూనియన్ ప్రాంతాలలోనూ నియోజక వర్గాల పునర్విభజన సంఘం తనపనిని 1965 ఆఖరులోగా పూర్తి చేయ గలదని భావించ బడుతున్నది.

నేడీ సమాచారం లోకసభలో న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ వెల్లడిచేశారు.

కేరళ, మధ్యప్రదేశ్, గోవా, పుదుచ్చేరి ప్రాంతాల్లో నియోజక వర్గాల పునర్విభజనని ముగిసినదట.

17 దేశాల పార్లమెంట్ల జోహార్లు

లోకసభకు సంతాప సందేశాలు

న్యూఢిల్లీ, జూన్ 5

జవహర్లాల్ నెహ్రూ నిర్యాణంపట్ల సంతాపం వెల్లడిస్తూ లోక సభకు 17 దేశాల పార్లమెంట్ల నుండి సందేశాలు పంపబడ్డాయి. నేడు ఆదేశాల పేర్లు చదివి ఆ సందేశాలను లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ సభలో ప్రవేశపెట్టారు.

సంతాపం వెల్లడించినదేశాల పార్లమెంటుల జాబితా ఇది:

అమెరికా, జపాన్, ఇరాన్, సిరియా, ఇండోనేషియా, ఐక్య అరబ్ రిపబ్లికు, ఆస్ట్రేలియా, జర్మనీ, కువైత్, మలగాసీరిపబ్లికు, బిలియా, టునీషియా, జెకోస్లావేకియా, నెదర్లాండ్స్, యుగోస్లావియా, లెబనాన్.

7వ వారం!

శామ్‌సన్

(కలర్)

నౌరంగ్

ఆటలు: 3-15, 6-30, 9-30

రేడు, రేపు

ఉదయం ఆటలు:

ఎ. వి. ఎమ్స్: వదిన

తా: నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి.

ఒకే పర్యాయం:

ప్రభాత్ - ఉ॥ 11-10

రహత్ - ఉ॥ 10-30

తగ్గింపు రేట్ల పై

ప్రభాత్‌లో నెహ్రూ అంత్యక్రియ వార్తాచిత్రం చూపబడు చున్నది.

SKYADS.

4వ సంయుక్త వారం!

బి. ఆర్. ప్రొడక్షన్స్:

పిటలవీంది పెళ్లి

తా: జగ్గయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, సి. ఎస్. ఆర్. కుటుంబరావు, హేమలత, కృష్ణకుమారి, గుమ్మడి, సూర్యకళ.

నిర్మాత, దర్శకుడు: ఘంటసాల కృష్ణమూర్తి

సంగీతం: అశ్వత్థామ

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సుందర్ - ఖమ్మంమెట్

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

కొలనుపాక పంచాయతి

సర్పంచుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక

కొలనుపాక, జూన్ 5

కొలనుపాకగ్రామ పంచాయతి అధ్యక్షుడుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నికయ్యారు.

ఈ పంచాయతి ఎన్నికల్లో కమ్యూనిస్టులు సాయశక్తులా పోటీ చేసినప్పటికీ ప్రజలు వారిని చిత్తుగా ఓడించారు.

అంగవైకల్యం కలవారికి సహాయం

న్యూఢిల్లీ, జూన్ 5

వికలాంగులగు పెద్దలు, పిల్లలకు సహాయపడే నిమిత్తం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో తెలిపారు.

త్వరలోనే వీరికి ఇవ్వదగు సహాయాన్ని గూర్చి ఒక విధాన ప్రకటన చేయబడుతుందన్నారు.

విద్యాశాఖ ఆం. ప్ర.

హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణకళాశాలలో 1964-65 సంవత్సరములో 9 నెలల హిందీ పండిట్ శిక్షణకోర్సులో ప్రవేశమునకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదార్లు దిగువ నిబంధనల ఆమోదించుచు పూర్తి చేయవలెను.

1. అభ్యర్థులు 16 నుండి 25 సం॥ మధ్య వయస్సు కలిగి వుండవలెను. వయస్సును 1-6-64 కు లెక్కకట్టబడును.
2. నూతన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.
3. ఈ కోర్సులో ప్రవేశమునకు దిగువనుదాహరించిన వాటిలో దేనిలో నైన యోగ్యత కలిగిన అభ్యర్థులు అర్హులు.
   (ఎ) హిందీ ప్రత్యేక సబ్జెక్టుగా గుర్తించబడిన ఇండియన్ యూనివర్సిటీ యొక్క బి. ఎ. లేక బి. ఓ. ఎల్. డిగ్రీ.
   (బి) హిందీలో బి. ఎ. కు సమానంగా డిపార్టుమెంట్ చే గుర్తింపబడిన వాలంటరీ అర్హతా శేషన్ హిందీలో పరీక్ష ప్యాసయిన మెట్రిక్యులేట్స్. ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి.
   (సి) స్టాట్యుటరీ యూనివర్సిటీచే అనుమతించబడిన హిందీలో టీయంటల్ టైటిల్‌తో ప్యాసయిన మెట్రిక్యులేట్స్, ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి.
4. 9 నెలలకు ప్రతినెల రు. 40/- స్టయిఫండ్ యివ్వబడును.
5. ఎన్నికయిన అభ్యర్థులు కాలేజీలో చేరేముందు నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ మరియు సెక్యూరిటి బాండ్లు వ్రాసియివ్వవలెను.
6. ప్రవేశం సమయములో సంవత్సరానికి ప్రత్యేకరుసుము రు. 50/- చెల్లించవలెను.
7. రిజిస్ట్రేషన్ రుసుము రు. 3/- తో దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది: 15-6-1964 రిజిస్ట్రేషన్ రుసుము మనియార్డరు ద్వారా పంపవలెను.
8. నిర్ణీతతేదీలోపు పంపిన దరఖాస్తుదార్లకు హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణకళాశాలలో 22-6-64 ఉ॥ 11-0 గం॥ ఇంటర్వ్యూ వుండును. ఇంటర్వ్యూకు విడిగా తెలియజేయబడదు.
9. నిర్ణీతఫారములు లేవు. దిగువసమాచారం పేర్కొనుచూ దరఖాస్తులు పంపవలెను.
   (ఎ) తండ్రిపేరుతో దరఖాస్తుదారుని పేరు (బి) విద్య మరియు హిందీలో యోగ్యతలు (సి) పుట్టిన తేది (డి) పోస్టల్ అడ్రసు.
10. వివాహితులైన స్త్రీలు పూర్తి శిక్షణకాలములో శిక్షణకోర్సుకు వెళ్ళుటకు ఎట్టి అభ్యంతరంలేదని తమ భర్తల అనుమతిజాబును దరఖాస్తువెంట జతపరుచవలెను.

నోట్సు: 1. సివిల్ సర్జన్ పదవికి తక్కువ లేని మెడికల్ ఆఫీసర్ చే ఆరోగ్యము, వయస్సు సర్టిఫికెట్ల వెంట రూఢిపరచు సర్టిఫికెట్ల కాపీలు దరఖాస్తులవెంట జతపరుచవలెను.
2. దరఖాస్తులు ప్రిన్సిపాల్, ప్రభుత్వ శిక్షణ కళాశాల బషీర్‌బాగ్, హైదరాబాద్ అడ్రసుకు పంపవలెను.
3. ఇంటర్వ్యూ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపవలెను.
4. హైదరాబాద్ హిందీప్రచార్‌సభ, హిందీ విద్వాన్, దక్షిణ భారత్, హిందీ ప్రచార్‌సభ భాషా ప్రవీణ్, అలహాబాద్ యూనివర్సిటీ సాహిత్య విశారద బి. ఎకు సమానము.

(సం.) హిందీ శాఖాధికారి.

6వ సంయుక్త వారం!

మీ కుటుంబములకు ఉత్తమ సాంఘిక చిత్రం. నాగార్జునసాగర్ దృశ్యాలచూచి ఆనందించండి.



సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — మోహన్ నిజామాబాద్ — శ్రీనివాస్ మహల్ ఖమ్మంమెట్

అలంకార్‌లో ప్రధాని నెహ్రూ అంత్యక్రియలు వార్తా చిత్రం చూపబడుచున్నది.

—వాణి రిలీజ్.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

రామంతపూర్, హైద్రాబాద్-13 (ఆం-ప్ర)

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 3 సం॥ డిప్లొమా కోర్సుల మొదటి సంవత్సరమునకు 1964-65 సం॥ లో ప్రవేశమునకు విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులను కార్యాలయమునుండి పని వేళలలో 50 పైసలు చెల్లించిన లేక ప్రిన్సిపాల్ కు రు. 1-25 పోస్టుద్వారా పంపిన 10-6-64 తరువాత పొందవచ్చును.

ప్రవేశమునకు యోగ్యతలు:

గణితం ఐచ్ఛిక సబ్జెక్టులో హైస్కూల్ సి. లేక మెట్రిక్యులేషన్ లేక హైస్కూల్ సి. (టెక్నికల్) లేక సమానమైన పరీక్ష ప్యాసయి మరియు దిగువ నుదాహరించిన ప్రకారం లెక్కలు (ఐచ్ఛికం మరియు ఎలిమెంటరీ) సైన్సు, పోపల్ స్టడీస్‌లో కనీసమైన శాతం మార్కులు పొందవలెను.

1. నిమ్నజాతులు, కొండ తరగతులు .... 35 శాతం
2. వెనుకబడ్డ వర్గముల వారు .... 40 శాతం
3. ఇతర అభ్యర్థులు .... 45 శాతం

మార్కుల క్రమముబట్టి ప్రవేశం వుండును.

ప్రవేశమునకు ఎన్నికచేసే సమయంలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష పైఫిరిశెడ్ కోర్సుల ప్రకారం ఇంజనీరింగ్ సబ్జెక్టులలోను లేక హైస్కూల్ సి. (టెక్నికల్) పరీక్ష లేక ఇంజనీరింగ్ సబ్జెక్టులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హయ్యర్ సెకండరీ పరీక్ష ప్యాసయిన వారికి కొంత ప్రాముఖ్యం యివ్వబడును.

వయఃపరిమితి:

అభ్యర్థులు 1-7-64కు 15 సం॥ పూర్తి చేసియు, 21 సం॥ పూర్తి కానట్టి వయస్సు కలిగియుండవలెను. వెనుకబడ్డ వర్గములకు 1 సం॥ గరిష్ఠ పరిమితి, నిమ్నజాతి, కొండతరగతులకు 3 సం॥ సడలింపుగలదు.

అభ్యర్థులు తెలంగాణ ప్రాంతీయులైయుండి, హైద్రాబాద్ జిల్లా లేక జంటనగరముల నివాసులైనట్లు సర్టిఫికెట్‌ను ఎమ్. ఎల్. ఎ. లేక ఎమ్. ఎల్. సి. నుండి పొంది యుండవలెను.

రు 4/- రిజిస్ట్రేషన్ రుసుముతో నిర్ణీత ఫారంలో దరఖాస్తులు 25-6-64 సా॥ 4 గం. వరకు కార్యాలయంలో అందజేయవలెను.

ప్రిన్సిపాల్

హైద్రాబాద్ పాలిటెక్నిక్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది. 2-6-64

దిగువనుదాహరించిన పనులకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంతకం చేసిన వారికి 12-6-64 సా॥ 3-00 గం. లోపు అందజేయవలెను. అదేరోజు సా॥ 4-00 గం. తెరువబడును.

టెండర్లు అర్థమయ్యేట్లు విడిగా వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించరు. టెండర్ షెడ్యూల్‌ను మున్సిపల్ కార్పొరేషన్ హైద్రాబాద్ ట్రెజరీ సెక్షన్ నుండి పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ	ధరావతు పైకం 2 1/2%	పూర్తి చేయవలసిన గడువు
1.	హైకోర్టు నియోజక వర్గంలో ఇంటి నెం. 21-7-847 నుండి మున్షీ సిద్దిఖీ మసీదు వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	4,700/-	117/-	1 న్నర నెల
2.	హైకోర్టు నియోజక వర్గంలో భోకర్ వాడిలో ఇంటి నెం. 21-7-597 నుండి 59 వరకు సి. సి. రోడ్ నిర్మాణం.	5,800/-	188/-	,,
3.	పురానాపూల్ వద్ద పంపాన్ ఘాట్‌లో గ్రానైట్ స్టోన్ పరచుట.	4,740/-	119/-	,,
4.	హనుమాన్ గల్లీ ఇంటి నెం. 21-7-749 నుండి 764 వరకు సి. సి. రోడ్ నిర్మాణం, షాబాద్ బాయి పరచుట.	5,200/-	180/-	,,

(సయ్యద్ ఫరీదుద్దీన్ అలీ)

సిటి ఇంజనీర్, M. C. H.

నూతన కామన్‌వెల్తు నిర్మాత (శ్రీ నెహ్రూ)

బ్రిటిష్ కామన్‌వెల్తు వ్యవహారాల మంత్రి జోహార్లు

లండన్, జూన్ 5

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నవ భారత నిర్మాత మాత్రమే కాదు. నూతన కామన్‌వెల్తు నిర్మాత కూడా నని లండన్‌లో జూన్ మొదటి తేదీ రాత్రి కామన్‌వెల్తు వ్యవహారాలూ వలసలశాఖలో మంత్రి శ్రీ జాన్ బిల్లీ అన్నారు. ఇండియన్ టి అసోసియేషన్ అస్సామ్ వార్షిక విందులో శ్రీ బిల్లీ ఇట్లా అన్నారు.

భారతదేశ నాయకుడు శ్రీ నెహ్రూ నవ భారత నిర్మాత కూడా వారు-కామన్‌వెల్తులో భారతదేశము ఉండాలని వారు నిర్ణయించిన ఫలితముగా మిగతా స్వాతంత్ర్యమంతా అమరినది అంటే నూతన కామన్‌వెల్తును కూడా వారు రూపొందించినారన్నమాట.

శ్రీ నెహ్రూతో పరిచయము కలగడము నా అదృష్టమను కొంటున్నాను. భారత దేశానికి, స్వేచ్ఛా ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిన సమయములో వారితో పరిచయమైనది-న్యూఢిల్లీలో 1962 నవంబరులో వారి గదిలో మేము కలుసుకున్నాము. అంతకు రెండు రోజుల కిందటే చైనాక్రమణం గానే అయినా భారత భూ భాగంపై బహిరంగ దురాక్రమణ విరమించాలని చైనా నిశ్చయించినది. స్నేహితులుగా కనిపించిన వారు చేసిన పని బాధ కలిగించినది శ్రీ నెహ్రూకు. అయితే శత్రువును ఎదిరించి నిలబడాలని నిశ్చయించుకున్నారు.

కోటుమీద ఆరోజు సైనికులను చూచేందుకు తమ ఇటీవలనే వెళ్ళి వచ్చిన లడక్‌లోని అడవి గుర్రాలను గురించిన వారి గురిపింపులూ కొండలూ అయాప్రాంతాలలోని సంస్కృతులంటే వారి అభిమానమూ ప్రాచీన భవనాలూ రాలో యే నాగరికత పోసము ఈనాడు నిర్మించుతున్న భవనాలూ తన ప్రజల సుఖ సంతోషాలకో ము ప్రకృతినుంచి బయటికి తీయగలిగినదంతా వినియోగంలోకి తీసుకురావాలనే వారి దృఢదీక్షా, ఇవన్నీ ఒక గొప్ప జాతి నాయకుని కవితాత్మలోని భాగాలు.

ఆ విపత్కర సమయములో భారత దేశానికి సహాయపడిన మొదటిదేశం బ్రిటన్ కావడం సంతోషపడవలసిన అంశము అది అట్లా జరిగి ఉండడమే సముచితము ఎందుచేతనంటే బ్రిటన్ లు న్నా పండిత నెహ్రూ బ్రిటన్ ల మధ్య అన్యోన్యాశ్రయ సంబంధము ఉంది. మన ఉభయ దేశాల మధ్యా ఇంకా చాలా సంవత్సరాలు అట్టి సంబంధమే ఉండుగాక! భారత దేశము సాగించుతున్న పోరాటము ఇప్పుడే ప్రారంభమై ఉండవచ్చు. అందు మన మందరమూ నిర్వర్తించవలసిన బాధ్యతలున్నవి. తేయాకు వ్యాపారస్తులు అప్పుడే తమ బాధ్యతా నిర్వహణ ప్రారంభించినారు.

భారతదేశమునుంచి జరిగేమొత్తం ఎగుమతులలో మాటికి 80 వంతులు తేయాకు. అదేమంత తక్కువ కాదు గదా! హిమాలయాలవద్దకు చైనీయులు దిగి ఉండగా తేయాకు తోటలలో పనిచేసేవారు అక్కడికి వెళ్ళడం సులభముకాదు. వారికి భారత వైమానిక దళమూ ఆతరువాత రాయల్ వైమానిక దళమూ అమోఘ సేవ చేసినవి. వాస్తవానికి అది బ్రిటిష్ ప్రజలకూ భారతీయులకూ మధ్య ఓ రక్షణ భాగస్వామ్యము. ఇది ఇంకా వర్ధిల్లడము మన ఉభయులకూ ప్రయోజనకరం కాగలదు.

స్వేచ్ఛా ప్రపంచము యొక్క శ్రేయస్సు దృష్ట్యా ఇండియా సుసంపన్నమై ఉండడము చాలా అవసరం. వివిధ జాతులకూ సభ్యత్వము ఉన్న మన కామన్‌వెల్తులో సభ్యత్వము గల దేశాలలో పెద్దది ఇండియా - కామన్‌వెల్తు ఈనాడు అర్థములేనిదని బలహీనులు కొందరంటూ ఉంటారు కామన్‌వెల్తు పనిచేయకపోతే మానవాళి భవిష్యత్తు అంధకారము.

పాకిస్తాన్‌తో సామరస్య సాధన అవకాశాన్ని వినియోగించుకుని మతోన్మాదేశాలను అణచివేయడం కంటే శ్రీ నెహ్రూకు గొప్ప స్మారక చిహ్నమేముంటుంది-శ్రీ నెహ్రూయే ఉంటే ఈ అవకాశాన్ని తప్పక ఉపయోగించుకొని ఉండేవారు నాయకత్వం జ్యోతి అరిపోయి ఉండవచ్చు. కానీ లాంతరూ వత్తీ ఉన్నయ్ అన్యోన్యాశ్రయమైన ప్రపంచానికి ప్రయోజనకరముగా అ జ్యోతిని వెలిగించవలసిన బాధ్యత మనది. ఇండియాలో ఎండకు రాళ్ళు పగులు తవి. స్నేహము పరస్పర ప్రయోజనకరమైన నిరంతర సజీవ వాహిని కాగలదు. ఒక మహావ్యక్తికి ఇంతకంటే సమంజసమైన స్మారక చిహ్నమేమి ఉంటుంది?

నెహ్రూ నిర్యాణానికి ఘనా సంతాపం

ప్రత్యేక ప్రతినిధివర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూన్ 5

నెహ్రూ నిర్యాణముపట్ల తమ ప్రభుత్వ సంతాపాన్ని అందజేయడానికి న్యాయశాఖామంత్రి డా॥ ఒఫారీ అట్టా నాయకత్వాన 6 గురు సభ్యులు గల ఘనా ప్రతినిధివర్గము నేడు ఢిల్లీకి వచ్చింది.

ఒఫారీ అట్టా విలేఖరులతో మాట్లాడుతూ స్వర్గీయ నెహ్రూ ఘనా అధ్యక్షుడు డా॥ నుక్రుమాకు కూడ స్నేహితుడనీ అందువల్ల తమ ప్రభుత్వ సంతాపాన్ని తెలుపడానికి ప్రత్యేకం ప్రతినిధి వర్గాన్ని పంపారనీ అన్నాడు.

ఈ ప్రతినిధివర్గము ఢిల్లీలో అయిదు దినాలుంటుంది.

తేయ్యూరు గ్రామంలో ఘర్షణ

నెల్లూరు, జూన్ 5

నెల్లూరు జిల్లా వెంకటగిరి బ్లాక్‌లోని కయ్యూరు గ్రామంలో పంచాయత్ ఎన్నికల సందర్భంగా రెండు గ్రూపులు కొట్టుకొనడంలో 18 మంది గాయపడినారు. పంచాయత్ అధ్యక్షుని ఎన్నిక జరిగేముందు ఆ ఎన్నికలలో పాల్గొనడానికి వీలులేకుండా కొందరు పంచాయత్ సభ్యులను గ్రామస్థులులేవ నెత్తుకు వెళ్ళి ఎక్కడో దాచారట.

శ్రీ ఎం. కె. కిద్వాయి

న్యూఢిల్లీ, జూన్ 5

మారిషస్‌లో భారత కమిషనర్‌గా ఉన్న శ్రీ ఎం. కె. కిద్వాయి మలేసియాలో భారత హైకమిషనర్‌గా నియమించబడినారు. జులైలో వీరు ఈ నూత్న బాధ్యతను స్వీకరిస్తారు.

కేప్ కామరిన్ బొంబాయి జాతీయ రహదారి

సముద్రపు కోతకు గురి అవుతుండటంపైలోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, జూన్ 5

అలెప్పీ సమీపంలో పురాకాడ్ వద్ద కేప్ కామరిన్ బొంబాయి జాతీయ రహదారిపై రెండు మైళ్ళ పొడవు సముద్రపు కోతకు గురి అవుతుండటం పైలోకసభలో ఎ. కె. గోపాలన్ వేసిన ప్రశ్నకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి డా॥ కె. ఎల్. రావు తెలిపారు

జాతీయ రహదారికి ఎట్టి నష్టం కలుగలేదని ఈ ప్రాంతంలో ఆస్తికి కలిగిన నష్టం చాలా కొద్దదని ఈమంత్రి తెలిపారు. కేరళ ప్రభుత్వం ఈ ప్రాంతం సముద్రపు కోతకు గురికాకుండా ఉండేందుకు తగుచర్యలు తీసుకుంటున్నదని బీచ్‌ని బలపరచడం కోస్తా వెంట గోడను నిర్మించడంలాంటి పనులకు పూనుకుంటున్నదని చెప్పారు.

మూసీనదిలోకి నీరు విడుదల

హైద్రాబాదు, జూన్ 5

జూన్ 8వ తేదీన స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చితాభస్మాన్ని మూసీనదిలో కలిపే సందర్భాన్ని పురస్కరించుకుని మూసీనదిలోకి ఆరోజున ఉ. 8 గంటలు మొదలుకొని మధ్యాహ్నం 1 గంటవరకు నీటిని వీడిచిపెట్టడంజరుగుతుంది.

జూన్ 8 వ తేదీన సెలవు

హైద్రాబాద్, జూన్ 5

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చితాభస్మం జూన్ 8వ తేదీన గంగలో కలపబడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆరోజు సెలవునిచ్చినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన క్రిందవున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తెలియజేసింది.

పబ్లిక్ గార్డెన్స్‌లో నెహ్రూ ఎగ్జిబిషను

హైద్రాబాద్, జూన్ 5

రాష్ట్ర సమాచార కేంద్రంనుండి పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీ హాలులోకి నెహ్రూ ఫోటోలు, గ్రంథాలప్రదర్శన మార్చబడినది. ఈ ప్రదర్శన జూన్ 7 వరకు ఉంటుంది.

స్వర్గీయ జవహర్‌లాల్ అంతిమ క్షణాలను చూపించే ఒక సినిమాను రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖవారు ప్రతిరోజూ రాత్రి 7 గంటలు మొదలుకొని 8 గంటలవరకు పబ్లిక్ గార్డెన్స్‌లో జూబ్లీహాలు ఎదుటగల మైదానంలో చూపిస్తారు.

బొగ్గు సరఫరా ఆంక్షల తొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 5

బొగ్గు సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అన్న సందేహం లోగడ వున్నందున, బొగ్గు కొనుక్కోవేసేఇటుక బట్టీలు నెలకొల్పేందుకు యిచ్చే లైసెన్సుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ఆంక్షలు విధించాయనీ; యిప్పుడు పరిస్థితి చక్కబడినందున, అట్టి ఆంక్షలు అవసరంలేదనీ, కొత్త ఇటుక బట్టీలు నెలకొల్పేందుకు తగిన ప్రోత్సాహం యివ్వాలనీ, ఆ దృష్ట్యా ఆంక్షలను సడలించ వల్సినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను భారత ప్రభుత్వం కోరినదనీ కేంద్ర ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగు శాఖల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోదల్చుకున్న వారు తమ ప్రాంతాలలోని అందుకు సంబంధించిన అధికారులను కలుసుకోవచ్చునని కూడ ఆ ప్రకటనలో వుంది.

కాశ్మీర్‌లో మూడుచోట్ల చితాభస్మ నిమజ్జనం

శ్రీనగరు, జూన్ 5

స్వర్గీయ నెహ్రూ చితాభస్మాన్ని 8వ తేదీన జమ్మూ, శ్రీనగరు, లేహ్ లలో నిమజ్జీకరిస్తారు.

చితాభస్మ పాత్రను సదరన్ రియాసత్ ఢిల్లీనుండి జమ్మూకు తెచ్చి కాని పదిలో కలపుతారు. మరో పాత్రను ప్రధాని పాడిఖు జూన్ 8న శ్రీ నగర్ తెస్తారు. ఆచితాభస్మాన్ని పాడిపూరు వద్ద జీలం-సింధునదీ సంగమంలో కలుపుతారు.

మూడో చితాభస్మ పాత్రను చండీఘడ్ నుండి కుషకీబాకులా లేహ్‌నగరానికి కొంపోయి అక్కడ నిమజ్జీకరిస్తారు.

కాశ్మీరు స్వర్గీయ నెహ్రూ కుటుంబానికి ఆహ్వాన స్థానం కూడాను.

ఢిల్లీలో అంతర్జాతీయ టెలెక్స్ సర్వీసు

న్యూఢిల్లీ, జూన్ 5

విదేశ తంతివార్తల రద్దీని తట్టుకోటానికిగాను అంతర్జాతీయ టెలెక్సు సర్వీసును మే 28 నుంచి న్యూఢిల్లీలో కూడ యేర్పాటు చేశారు. ఈ సౌకర్యం యింతకు ముందు బొంబాయి, కలకత్తా నగరాలకు మాత్రం వుండేది మొత్తం 44 దేశాలతో టెలెక్సుసర్వీస్ సంబంధాలు నెలకొల్పడానికి విదేశ వార్తా వాహనశాఖ ఏర్పాట్లు చేసింది.

బొంబాయి పోర్టుట్రస్టు

బొంబాయి, జూన్ 5

బొంబాయి పోర్టుట్రస్టుకు చెందిన ట్రాన్సిట్‌షెడ్డు గదిలో పండితనెహ్రూ చితాభస్మాన్ని ప్రతిష్ఠించడానికి నిన్న నిర్ణయించారు.

ముషీరాబాద్‌లోని ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. వస్తువుల

వేలం తేది మార్పు

జూన్ 8 తేదీ సెలవుగా ప్రకటించినందువల్ల 8, 9 తేదీలలో జరుగవలసిన వేలం 9, 10 తేదీలలో జరుపబడును.

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్.

హెచ్చరిక

సమస్త జనులకు తెలియచేయుటయేమనగా పాతబాగారి కార్వాన ఓస్వాల్ గల్లీలో భాగర్ మంజిల్ ప్రక్కన, మున్సిపల్ బ్లాక్ నెం. 18/4 ఒక ప్లాటు దాని ఎదుట దాదాపు ఎకరము వైశాల్యముగల మరి ఒక ప్లాటు ఇబ్రాహింపట్నం రామన్నగారి భూమి గలదు. ఈ భూమికి రు గురు హక్కుదారులు గలరు. మా అనుమతి లేని దీ ఈ భూమిని కొనినచో, రిజిస్ట్రేషన్ చెల్లనేరదు. ఇందుకు పూర్వము అయిన రిజిస్ట్రేషన్‌లు కూడ చెల్లవు. దానిని ఎవరైన కొనినచో వారే బాధ్యులు కాగలరు.

ఇట్లు

ఇబ్రాహింపట్నం రంగాచారి మరియు హక్కుదారులు

హైద్రాబాద్.

నేటి రాత్రి

ఆత్మబలం

[తెలుగు]

దా: నాగేశ్వరరావు, వి. పరోజాదేవి, రేలంగి, గిరిజ.

జగత్

సైదాబాద్, హైద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

ఐ.ఎ.ఎస్. 1964, 1965

ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ పర్యాయం బోధన

పరిమితమైన సీట్లు 15.

దరఖాస్తుకు ఆఖరు తేది 25-6-64

ఈ కోచింగ్‌లో గ్రూప్ చర్చలు ఇంటర్వ్యూస్ మరియు టెస్ట్స్ గలవు

ఇతర వివరములకు ప్రిన్సిపాల్‌తో సంప్రదించండి:

ప్రొఫెసర్ సి హెచ్. మోసెస్ M.A., F.T.S. X. F.R.E.S. (లండన్) కాంపిట్యూట్స్ పరీక్షలకాభాధికారి

ఎమ్. ఎ. బసిత్, M. COM. LL. B. ప్రిన్సిపాల్

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజ్

హెడ్డాఫీసు: బాంబాగ్, హైద్రాబాద్-12 (SKYADS)

బ్రాంచి: అన్వరుల్ ఉలూమ్ ఎం.పి. స్కూల్ బిల్డింగ్, నాంపల్లి, హైద్రాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్

కార్యదర్శి కార్యాలయం,

లైసెన్సింగ్ బోర్డు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్

8-5-910, హుమాయత్‌నగర్, హైద్రాబాద్-29

తేది: 8-6-64

ప్రకటన

హైద్రాబాద్, అనంతపూర్, కాకినాడ, కొత్తగూడెం మరియు విజయవాడలలో ఒకేపర్యాయం 8-6-1964 నుండి ప్రారంభించి జరుపనున్న ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్స్, ఎలక్ట్రిషియన్స్, వైర్‌మన్‌ల కొరకు ఏర్పాటు చేయబడిన పరీక్షలను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అస్థినిమజ్జనోత్సవ సందర్భంగా 8-6-64 తేది సెలవు దినముగా ప్రకటించియున్నందున ఆరోజు పరుగవలసిన పరీక్షను 9-6-64 కు మార్చబడియున్నది.

అన్ని కేంద్రములలో సూపర్‌వైజర్లు మరియు ఎలక్ట్రిషియన్‌లకు గల థీరీ పరీక్ష 9-6-64 న జరుపబడును మరియు సూపర్‌వైజర్స్ (ప్రాక్టికల్స్) మరియు ఎలక్ట్రిషియన్స్ (మౌఖిక) పరీక్షలు యివ్వబడిన హాల్ టికెట్లతో పేర్కొనబడిన ప్రకారం మరుసటి రోజు నిర్వహించబడును.

అనంతపూర్, కాకినాడ, విజయవాడలలో 8-6-64న జరుగవలసిన వైర్‌మన్ పరీక్షలు 10-6-64 న హైద్రాబాద్‌లో 11-6-64 న జరుపబడును. ఈ కేంద్రములలో ఇతర రోజులలో జరుగవలసిన వైర్‌మన్ పరీక్షలలో మార్పులేదు.

పై పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరు తమకు ఏదైన అసౌకర్యం కలిగితే సక్రమమైన మార్గంలో తీసుకోగలరు.

కార్యదర్శి, లైసెన్సింగ్ బోర్డు

ఇండియన్ రైల్వేల సవరణ చట్టం

రిజర్వేషన్లు మరియు సీట్ల మార్పు అశార్హము

1964 మే 12 తేదినుండి అమలులోనికి వచ్చిన నూతన చట్టం నిబంధనల ప్రకారం సీటు లేక బర్తు రిజర్వేషన్‌కు చెందిన టికెట్ లేక రిటర్న్ టికెట్, లేక సీజన్ టికెట్లు ఎవరి పేరుమీద యివ్వబడినదో వారే ఉపయోగించుకొనవలెను కాని అట్టి వాటిని మార్చుటకు వీలులేదు.

రిజర్వేషన్ అయినట్టి సీటు, బర్తుకు చెందినట్టి కలిగియున్న టికెట్ను లేక పాటికెట్, లేక పేదయిన నగం టికెటి లేక రిటర్న్ టికెట్‌లను అమ్ముటకు ప్రయత్నించేయెడల రైల్వే సర్వెంట్ లేక అధికారం పొందిన రైల్వే ఏజంటు లేక ఇతరులపైన చట్టరీత్యా రైల్వేవారు చర్యతీసుకొనెదరు. అట్టి వ్యక్తికి 3 మాసముల జైలు లేక రు. 250/- వరకు జరిమానా లేక రెండింటితో శిక్షించబడును. అమ్మిన లేక అమ్మజూపుటకు ప్రయత్నించినట్టి టికెట్‌కు చెల్లించిన ధరను స్వాధీనపరచుకోబడును.

అధికారం పొందిన రైల్వే సర్వెంట్ లేక అనధికారంగల రైల్వే ఏజంటు లేక ఇతరులనుండి టికెట్ కొనే వ్యక్తికూడా 3 మాసముల జైలు లేక రు. 250/- జుల్మానా లేక రెండింటితోను శిక్షించబడును. అట్టి టికెట్‌తో ప్రయాణము చేసినా లేక ప్రయాణం చేయుటకు ప్రయత్నించినా అట్టి టికెట్ను స్వాధీన పరచుకొని వ్యక్తిని సరైన టికెట్ లేని ప్రయాణికునిగా పరిగణించి నిబంధనల ప్రకారం శిక్షించబడును.

సెంట్రల్ అండ్ వెస్టర్న్ రైల్వేలు

ANDHRA MATRIC

MARCH, 1965.

Candidates who have studied upto 8th or 9th class and intend to take the Matriculation Examination of Andhra University in March 1965 are advised to join us on or before 10th instant. The Matriculation Examination conducted by the Andhra University is recognised all over India. It comprises Five easy subjects upon which candidates can concentrate their mind and pass with credit. Telugu is not compulsory. It is an opportunity for candidates of average ability to save easily 2 to 3 precious years of their life. Media provided English, Telugu, Urdu and Hindi.

We have SEPARATE CLASSES FOR LADIES in the afternoon. These classes are conducted exclusively for lady students with lady teachers.

POSTAL TUITION AND AFFLIATION is a speciality of this College. Candidates residing in Districts and remote villages where no facilities for education exist, receive systematic coaching and assistance through post. Notes are prepared by experienced lecturers under expert guidance For further particulars please contact personally, or phone 34936 or remit 50 paisas.

Join with confidence the biggest, the most reputed, reliable and renowned Institution of Andhra Pradesh. Classes are scheduled to commence from 9-6-64.

People's Tutorial College

Gunfoundry Road, Hyderabad.

ఎన్నడూ చూడని మహత్తర చిత్రం.

భారతాధ్యక్షునిచే బంగారు పతకం పొందిన ఉత్తమ గాథా చిత్రం.

షెహర్ ఔర్ సప్నా

రచన, నిర్మాణం, దర్శకత్వం: కె. ఎ. అబ్బాస్

దిల్‌షాద్ హైద్రాబాద్ — అజంతా సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-15, 6-15, 9-30.

12-6-64 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

గుల్షన్‌నందా ప్రఖ్యాతనవల "అంధేరి చిరాగ్" చిత్రరూపంలో వెండితెరనలంకరించుచున్నది

అంజలీ పిక్చర్స్ (మద్రాస్) సమర్పించు:

* ఫూలోంకి సేజ్ *

స్క్రీన్‌ప్లే, సంభాషణలు, దర్శకత్వం: ఇందర్‌రాజ్ ఆనంద్

నిర్మాణం, సంగీతం: ఆదినారాయణరావు

కథ: గుల్షన్‌నందా

పాటలు: హసరత్

తా: అశోక్‌కుమార్, వైజయంతిమాల, మనోజ్‌కుమార్, నిరూపరాయ్, సుభాషిణి, లలితాపవార్, కన్హయ్యలాల్, రాజు, మెహమూద్.

నటరాజ్ సికింద్రాబాద్ — నటరంగ్ హైద్రాబాద్

జూన్ 12, 13, 14 తేదీలు 4 ఆటలు:

12-30, 3-0, 6-30, 9-30

ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A P.